# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

బుధవారం
28.01.2026


## ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ ఖైసర్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 27 :**

ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి) సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ ఖైసర్‌ను నియమిస్తున్నట్లు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు తెలిపారు. బషీరాబాద్‌లో నిర్వహించిన ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ నియామకాన్ని ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవోదయ సిద్ధు మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణలో ఖైసర్ సేవలు ప్రశంసనీయమని, సామాజిక సేవా రంగంలో ఆయనకు ఉన్న అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాధితులకు న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన ఖైసర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సంస్థ చైర్మన్ నవోదయ సిద్ధు, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.



## “సోలంకి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి బీజేపీ నేతల నివాళి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మాజీ గ్రామ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ మరియు మాజీ గ్రామ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుత ఆకాలంగ మరణించడం పట్ల బీజేపీ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు అంతరం ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర బీసీ మోర్చా కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు గ్రామాభివృద్ధి మరియు ప్రజాసేవలో రాజేశ్వర్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు ఆయన మరణం పార్టీకి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.





## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ కామారెడ్డి జిల్లా ఇన్ చార్జి లక్ష్మీ నర్సాగౌడ్ తెలిపారు. మంగళవారం హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్టీ కార్యాలయంలో పలువురు అభ్యర్థులు జనసేన పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జనసేన పార్టీ చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు తెలంగాణలో జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. కామారెడ్డి మున్సిపల్ లో 15 నుంచి 16 వార్డుల్లో జనసేన పోటీలో ఉంటుందని.. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లకు గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. వార్డుల్లో సమస్యలు తెలుసుకుని మేనిఫెస్టో తయారు చేస్తామని తెలిపారు. కొండగట్టుకు పవన్ కళ్యాణ్ విరాళం ప్రకటించిన తర్వాత తెలంగాణలో పార్టీకి బలం పెరిగిందని, పార్టీపై ప్రజలకు నమ్మకం ఏర్పడిందన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీలో 9 వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తయిందని, పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకుని పవన్ కళ్యాణ్ కు గిఫ్ట్ ఇస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి షాకులు తగులుతున్నాయని, ఆ పార్టీల నుంచి జనసేనలోకి వలసలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కామారెడ్డిలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, రవి, శరత్, మల్లేశం, జీవన్, దినేష్ పాల్గొన్నారు.




## మున్సిపల్ ఎన్నికల్లో నిర్భయంగా

# ఓటు హక్కు వినియోగించుకోండి

- తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి
- మున్సిపల్ ఎన్నికలషెడ్యూల్ ఖరారు కావడంతో మీడియాతో డీజీపీ



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఖరారు కావడంతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై డిజిపి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు. అక్రమ నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, ఉచితాల పంపిణీని అడ్డుకోవడానికి తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దించుతామన్నారు. 50 వేల రూపాయల కన్నా ఎక్కువ నగదును తీసుకు వెళుతున్నట్లయితే తగిన ఆధారాలు చూపించాలని, లైసెన్స్ కలిగిన ఆయుధాలన్నీ వెంటనే డిపాజిట్ చేయాలని, అక్రమ ఆయుధాల ఏరివేతకు ప్రత్యేక సోదాలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఇటీవల ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా 1800 ఆయుధాలను ఆయా పోలీస్ స్టేషన్లో అప్పగించారని తెలిపారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లు, గత ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించి ఆర్థిక పూచీకత్తుతో బైండోవర్ చేస్తున్నామని వివరించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు హైదరాబాద్‌లోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో 24/7 పని చేసేలా ప్రత్యేక ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. 1000కి పైగా ఉన్న అతి సున్నిత, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజల్లో భరోసా కల్పించేందుకు సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని డీజీపీ ప్రకటించారు.

**రాష్ట్రంలో రెండో విడత సాధారణ పురపాలక ఎన్నికల కింద మొత్తం**

7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో పోలింగ్ జరగనుందని డిజిపి వివరించారు. కొత్తగూడెం, కరీంనగర్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నిజామాబాద్,నల్లగొండ , రామగుండం కార్పొరేషన్లపరిధిలోని 414 వార్డులతో పాటు, 116 మున్సిపాలిటీల్లోని 2582 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్రక్రియను అమలు చేసేందుకు స్థానిక పోలీసులకు అదనంగా తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ (టీజీఎస్పీ) మరియు ఇతర విభాగాల బలగాలను మోహరిస్తున్నట్లు డిజిపి తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించిన సిబ్బంది కాకుండా ఎక్సైజ్ , ఫారెస్ట్ శాఖలకు సంబంధించిన రెండు వేల మంది బందోబస్తు కోసం అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సహకారంతో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద భౌతిక పహారాతో పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల నుంచి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు మరియు కౌంటింగ్ హాల్స్ వరకు ప్రోటోకాల్ ప్రకారం అంచెలంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయంలేని వాతావరణంలోతమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పోలీస్ సిబ్బంది పహారా ఉంటుందని డిజిపి బి శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. శాంతిభద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల షెడ్యుల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని..నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు..మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు 2026..రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు 2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎ్రా లు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి ాజూదీ మధు మోహన్,సబ్ కలెక్టర్ కిరణ్మయి,మున్సిపల్ కమిషనర్ లు నిజామాబాద్ కలెక్టరేట్ నుండి హాజరుకాగా, కామారెడ్డి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, జెడ్పీ సీఈఓ చందర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది.

ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాలు:

నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ: 28.01.2026 (బుధవారం)(ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)..నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం) (సాయంత్రం 5.00 గంటల వరకు)

నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026 (శనివారం)(ఉదయం 11.00 గంటల నుండి)చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ : 31.01.2026 (శనివారం)(పరిశీలన పూర్తయిన వెంటనే)

అప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 (ఆదివారం)(సాయంత్రం 5.00 గంటల వరకు)

అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 ( సోమవారం)
(సాయంత్రం 5.00 గంటలకు ముందు)

నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 ( మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల వరకు)

తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 (మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత)

పోలింగ్ తేదీ: 11.02.2026 (బుధవారం)
(ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)

రీ-పోల్ (ఉండినట్లయితే): 12.02.2026 (గురువారం)

ఓట్ల లెక్కింపు తేదీ: 13.02.2026 (శుక్రవారం)
(ఉదయం 8.00 గంటల నుండిలి )

ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే

ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు,ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి






ఎన్నికల నిబంధనల ఉల్లంఘ నలకు తావు లేకుండా,అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు,ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చి తంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వలసలు ఆగాలంటే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలి..!

- ప్రాణాలతో వలసలు వెళ్లి తిరిగి శవలై వస్తున్నారు.!
- ప్రభుత్వాలు అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాయి ఇది మానుకోవాలి.!- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే లక్ష్మీదేవిపల్లి నిర్మించలేకపోతున్నారు..!
- ప్రజా సంఘాల పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిజా నిర్ధారణ..!

**నీలగిరి వార్త ప్రతినిధి**

**షాద్ నగర్ 28/01/2026**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని చౌదర్ గూడ మండల శివారు ప్రాంతాలలో గిరిజనులు తమ ప్రాంతాలను వదిలి మహారాష్ట్ర ముంబై హైదరాబాద్ నగరం లాంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని బ్రతుకు దేరువు కోసం వలసలు వెళ్లి ప్రమాదాలు చోటుచేసుకోని ప్రాణాలు కోల్పోతున్నారని ఇక్కడ స్థానిక రైతాంగానికి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించి సాగు త్రాగునీరు అందిస్తే తప్ప వలసలు ఆగవని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి ప్రజాసంఘాల నాయకులు టీజీ. శ్రీనివాస్ (తెలంగాణ విద్యావంతుల వేదిక)అర్జునప్ప( తెలంగాణ ప్రజా ఫ్రంట్) తిరుమలయ్య (పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహయ కారదర్శి) రవీంద్రనాథ్ పాలమూరు అధ్యయన వేదిక నర్సింలు రామచందర్ తదితరులు చౌదర్ గూడ మండల పరిధిలోని చెగిరెడ్డి ఘనపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీలైన పరిధిలోని వేపకుచ్చతండా చింతకుంట తండాల్లో పర్యటించి నిజానిర్ధారణ చేసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలలో దయనీయ దుస్థితులు ఉన్నాయని సుమారు ఒక్కో తండాలో 80, 90,కుటుంబాలు ఉంటే అందులో నుండి 60,70, కుటుంబాలు మహారాష్ట్ర పూణే ముంబై వలసలు వెళ్లారని ఎంతో కొంత భూమి ఉన్న సాగు చేసుకోవడానికి సాగునీరు లేకనే వలసలు వెళ్తున్నారని



ఎన్ని బోర్లు వేసిన చుక్క నీరు రాకపోవడంతో వలసలు వెళ్తున్నారని ఈ వలసలు నివారించాలంటే ఇక్కడ స్థానికంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని గత పాలకులు ఈ ప్రాంత రైతులను మోసం చేశారని ప్రస్తుత ప్రభుత్వం కూడా అలాగే మోసం చేస్తుందని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించలేకపోతున్నారని ఇప్పటివరకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మొదటి ప్రియార్టీ ఇవ్వలేదని ఇక్కడ జరిగిన మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రజల జీవితాలతో ప్రభుత్వాలు ఆడుకోవద్దని ఇక్కడ రైతులకు నీళ్లు ఇవ్వకుండా ప్రజలను చంపుతున్నారని లక్ష్మిదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం తీసుకుంటమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా సమ్మె శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే కి సమ్మె నోటీస్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

పిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిహెచ్ఎంసి శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఐ ఎ ఎస్. కి సమ్మె నోటీసును సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్, సి ఐ టి యు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, సిఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కే కృష్ణ ఏఐటీయూసీ నాయకులు జె. శ్రీనివాస్, ఎస్ కొండలయ్య, బి నారాయణ పాల్గొన్నారు.



# శిలాఫలకాలకే పరిమితమైన ఖానామెట్ ఫంక్షన్ హాల్ పనులు

- రెండు నెలల్లో పూర్తి చేయకపోతే ఎమ్మెల్యే ఇంటి ముట్టడి..
- బీఆర్ఎస్ నాయకురాలు బొబ్బ నవతా రెడ్డి..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానామెట్ మైనారిటీ ఫంక్షన్ హాలా? లేక మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలా? ఎన్నికలప్పుడు ఒక మాట.. గెలిచాక మరో మాట మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మైనారిటీలను ఘోరంగా మోసం చేస్తున్నారు అని బీ.ఆర్.ఎస్ నాయకుడు రాయల కార్తిక్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సంగారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ఎం. డిఅల్లావుద్దీన్ పటేల్ ,పొట్ట నరేందర్ యాదవ్,ఎం.డి సలీం తో కలిసి మాజీ కార్పొరేటర్ బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకురాలు బొబ్బ నవతా రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్‌లోని ఖానామెట్‌లో ఫంక్షన్ హాల్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, మారుతున్న శిలాఫలకాల పేర్లపై ఆమె మండిపడ్డారు.ఖానామెట్‌లో ఫంక్షన్ హాల్ నిర్మాణం ఓ ప్రహసనంగా మారింది. 2023 అక్టోబర్‌లో నిధులు మంజూరు కాకుండానే హడావుడిగా శిలాఫలకం వేశారు. అప్పట్లో అది 'ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్' అని ప్రచారం చేశారు. కానీ రెండేళ్లు గడుస్తున్నా పనులు ముందుకు సాగలేదు. విచిత్రంగా, 2025లో పాత శిలాఫలకాన్ని తొలగించి, దాని స్థానంలో జీహెచ్ఎంసీ నిధులతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ అంటూ కొత్త శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగిన నవతా రెడ్డి ఈ సందర్భంగా బొబ్బ నవతా రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తీరును ఎండగట్టారు.ఓట్ల కోసమే నాటకాలు ఆడుతూ, 2018, 2023 ఎన్నికల సమయంలో ముస్లిం ఓట్ల కోసం మైనారిటీ ఫంక్షన్ హాల్ కట్టిస్తానని హామీ ఇచ్చి, తీరా ఓట్లు దండుకున్నాక వారిని నట్టేట ముంచారని విమర్శించారు.పేరు మార్చి మోసం చేశారు. మైనారిటీల కోసం కేటాయించాల్సిన స్థలంలో, ఇప్పుడు



'మల్టీపర్పస్' అంటూ బోర్డు తిప్పేయడం ముస్లింలను అవమానించడమేనని అన్నారు. గత ఏడేళ్లుగా అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు.పార్టీ మారి వంచన చేశారని,. బీఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచి, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించడం నైతిక దివాలా కోరుతనమని దుయ్యబట్టారు. త్వరలో రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే, మళ్లీ గుంతలు చూపించి ఓట్లు అడగడానికి ఎమ్మెల్యే కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు.ముస్లిం సోదరులారా.. ఎమ్మెల్యే మోసపూరిత మాటలు నమ్మకండి. రెండు నెలల్లోపు ఇక్కడ మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టాలి. లేనిపక్షంలో ముస్లిం, హిందూ సోదరులందరినీ కలుపుకొని ఎమ్మెల్యే ఇంటి ముందు భారీ ధర్నా చేపడుతాం అని నవతా రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రభుత్వం విఫలమైతే, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే ఈ ప్రాంతంలో గెలిచి, ప్రజల మెప్పుతో ఫంక్షన్ హాల్‌ను నిర్మిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# మియాపూర్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జగదీశ్వర్ గౌడ్

- యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా మియాపూర్‌లో మెయిన్ రోడ్ హేమ దుర్గా టెంపుల్ దగ్గర అదేవిధంగా రాఘవేంద్ర హోటల్ సమీపంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలు జాతీయ గౌరవం, సాంస్కృతిక ఐక్యత, సామాజిక సమగ్రతను ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ రాజ్యాంగ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి యాదగిరి గౌడ్, గిరి, గౌస్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, అశోక్ గౌడ్, విజయ్, మన్నెపల్లి నరేందర్, ప్రభాకర్, శంకర్, సుబ్బరాయుడు, గోపినాథ్, వేణు, వీరభద్రరావు, రాజు, నవీన్, గురువులు, వాసు, ప్రసాద్, నాని, రత్నాచారి, వంశీ, ప్రవీణ్, రాజేశ్, వినోద్, వినయ్, నాగ సాయి, రమేష్, గోపీ, వివేక్, సాయి, గోపాల్, సుభాష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్లు, మహిళ కాంగ్రెస్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, విద్యార్థులు, యువ నాయకులు, జీహెచ్ఎంసీ కార్మికులు పాల్గొన్నారు.



# మన్నేపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మియాపూర్ నీలగిరి వార్త**

77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు మన్నేపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో మియాపూర్ బొల్లారం రోడ్ లోని పార్టీ కార్యాలయం దగ్గర నిర్వహించిన జెండా వందనం కార్యక్రమానికి టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి , గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఎగరవేశారు.రాజ్యాంగ బలమే మన బలం: 1950, జనవరి 26న మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం, మనకు స్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించింది. అద్భుతమైన వారసత్వం: "భిన్నత్వంలో ఏకత్వం" మన భారతదేశ గొప్పతనం. మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు చారిత్రక కట్టడాలు ప్రపంచానికే ఆదర్శం. వీరుల త్యాగం ఈ స్వేచ్ఛా వాయువుల వెనుక ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలం ఉంది. వారి ఆశయాలను కాపాడటం మన బాధ్యత.దేశాభివృద్ధిలో మనమంతా భాగస్వాములవుదాం. కుల మతాలకు అతీతంగా, భారతీయత అనే నినాదంతో ముందుకు సాగుదాం.జై హింద్! భారత్ మాతా కీ జై! అని భారత గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు కావూరి ప్రసాద్ ,సత్యరెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, మన్నే



విజయ్ ,ప్రభాకర్ గౌడ్ ,కృష్ణ గౌడ్, రవి గౌడ్, శ్రీకాంత్,రాంబాబు , అశోక్ గౌడ్. నిశాంత్, దినేష్. రాజేష్,బాబు. రమేష్, సంతోష్. పొట్లూరి రామకృష్ణ,పట్టాభిరామ్, సాయికృష్ణ, మన్నేపల్లి శివ, వెంకట్ ,సాంబయ్య, రామ రాజు. సతీష్.ప్రసాదు. సింహాచలం, శంకర్ గౌడ్. కామినేని వాసు. నారాయణ, మలినేని సాయి కుమార్. గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఓ.ఎఫ్ ఐ.ఈ.ఓ పరీక్షలో సత్తా చాటిన శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థిని విద్యార్థులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో జరిగిన ఎస్.ఓ.ఎఫ్ ఐ.ఈ.ఓ పరీక్షలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అందులో భాగంగా కొండాపూర్ శ్రీ రామ్ నగర్ బి బ్లాక్ శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థినీ విద్యార్థులు బంగారు పతకాలను పొందారు. దీక్షిత కొమెరా, అద్వైత్ శ్రీయాన్ పప్పు, స్కంద భార్గవ్ చాటకొండ, వాణిశ్రీ నంద, అనిక చౌరాసియా, సి.హెచ్. ఆయాన్ష్, తేజల్ గుజ్జారి, సాన్వి శ్వేతాబ్, సాయి సాత్విక్ దంగేటి, వైష్ణవి గ్రంధి, చేతన్ ప్రజ్వల్, శ్రీరామ్ రెడ్డి గోలి, ఈ విద్యార్థులు బంగారు పథకాలు పొందినందుకు పాఠశాల యాజమాన్యం మరియు పాఠశాల ప్రిన్సిపల్ సుధా హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఇలాగే ఇంకా అందరూ విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి వారి ప్రతిభను చాటాలని ప్రోత్సహించారు.




# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన

## - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నామినేషన్ స్వీకరణ జనవరి 2 న8 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు 2026 రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు 2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎ్రా లు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి స్నేహ మెహర, స్థానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, తాండూర్, వికారాబాద్, కోడంగల్ , పరిగి మున్సిపల్ కమిషనర్లు ,సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ () తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియ జేయడమైనది.

**ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాలు:**

- నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ: 28.01.2026 (బుధవారం)
(ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)లి
నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం)
(సాయంత్రం 5.00 గంటల వరకు)
నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026 (శనివారం)
(ఉదయం 11.00 గంటల నుండి)
చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ : 31.01.2026 (శనివారం)
(పరిశీలన పూర్తయిన వెంటనే)
అప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 (ఆదివారం)(సాయంత్రం 5.00 గంటల వరకు)
అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 ( సోమవారం)
(సాయంత్రం 5.00 గంటలకు ముందు)
నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 ( మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల వరకు)
తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 (మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత)
పోలింగ్ తేదీ: 11.02.2026




(బుధవారం)
(ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)
రీ-పోల్ (ఉండినట్లయితే): 12.02.2026 (గురువారం)
లిఓట్ల లెక్కింపు తేదీ: 13.02.2026 (శుక్రవారం)
(ఉదయం 8.00 గంటల నుండిలి )
ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే

ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) తక్షణమే అమల్లోకి వచ్చింది.ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గా డాక్టర్ జూలూరు ధనలక్ష్మి

**దేవరకొండ నీలగిరి వార్త**



ఆల్ ఇండియా నేషనల్ కాంగ్రెస్ కమిటీ కేసీ వేణుగోపాల్ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో జరిగిన స్టేట్ లెవెల్ ఓ బి సి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కి చెందిన డాక్టర్ జూలూరు ధనలక్ష్మి రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రకటన అనంతరం డాక్టర్ జూలూరు ధనలక్ష్మి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్రస్థాయిలో ఓబీసీ కన్వీనర్ గా నియమించినందుకు కెసి వేణుగోపాల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నాపై నమ్మకంతో ఇంత గొప్ప బాధ్యతను అందించినందుకు తన శక్తి మేరకు పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని రాష్ట్రస్థాయిలో ఓబిసి క్యాడర్ను మరింత ముందుకు తీసుకెళ్తారని ఆమె తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కేటగిరీలో ఉన్న నాయకులు ఒక తాటిపై నడిపిస్తూ ఓబీసీ కేటగిరిలో నాయకులు పార్టీ గెలుపులో అభివృద్ధిలో మరింత దోహదపడే విధంగా వారితో ముందుకెళ్లాలని ఆమె తెలియజేశారు.

# జడ్పీ,హెచ్,ఎస్ బాలికల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా,

- మా పూర్వ విద్యార్థులు జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు మా వంతు సాయం చేస్తాం

**మల్కాజిగిరి నీలగిరి వార్త జనవరి 27**

1967-2025 వరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఈ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సరస్వతి జడ్పి,హెచ్,ఎస్ బాలికల హెచ్,ఎం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 1000 మంది పైగా పూర్వ విద్యార్థులు హాజరు అయ్యారు విశిష్ట అతిథులతో మురళీకృష్ణ అల్వాల్ ఎం,ఈ,ఓ. జెడ్ పి హెచ్ బయిస్, హెచ్,ఎం రిటైర్డ్ ఎం,ఈ,ఓ వసంత కుమారి హాజరు అయ్యారు. యనలేని సేవలు అందించిన ఉపాధ్యాయ బృందం నాటి నుండి నేటి వరకు పనిచేసిన ఉపాధ్యాయులు విచ్చేసి విద్యార్థులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఎంతో కొనియాడి ఆశీర్వదించరు. అద్భుతమైన ఇటువంటి కార్యక్రమాలు పాఠశాలలో చరిత్రలో జరిపించడం ఎన్నటికీ మరువలేనిది ఇది భావి తరాలకు మార్గదర్శకం కాగలదని సరస్వతి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు. ఈ పాఠశాలలో చదువుకోవడం ద్వారా మేము ఎంతో అనురాగంగా ఉన్నామని ఎన్నో ఉన్నత చదువులను చేపట్టామని చెప్పారు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన విద్య ద్వారా మేము కూడా ఎన్నటికీ పాఠశాలకు చేదోడుగా ఉంటామని తెలియజేశారు.




# నేరేడ్మెట్ వాజ్‌పేయి నగర్ ఆర్.యు.బి పనులకు శంకుస్థాపన

- బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీల మధ్య తీవ్ర రాజకీయ వేడి

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడ్మెట్ వాజ్‌పేయి నగర్ ప్రాంత ప్రజలను ఎన్నాళ్లుగానో ఇబ్బంది పెడుతున్న రైల్వే గేట్ సమస్యకు పరిష్కారంగా చేపట్టనున్న ఆర్.యు.బి (రోడ్ అండర్ బ్రిడ్జి) నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన జరిగింది. సుమారు రూ.75 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ పనులకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ప్రాజెక్టు గురించి రెండు పార్టీల మధ్య క్రెడిట్ వార్ మొదలైంది. వందకు వంద శాతం రైల్వే నిధులతోనే ఈ ఆర్.యు.బి నిర్మాణం జరుగుతోందని ఎంపీ ఈటెల రాజేందర్‌తో పాటు బీజేపీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. తమ ప్రయత్నాలు, రైల్వే శాఖపై చేసిన ఒత్తిడి వల్లే ఈ ప్రాజెక్టు సాధ్యమైందని బీజేపీ నాయకులు చెబుతున్నారు. మరోవైపు, తమ నిరంతర పోరాటం, కృషి ఫలితంగానే ఈ ఆర్.యు.బి మంజూరైందని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేసుకుంటున్నాయి. శంకుస్థాపన కార్యక్రమానికి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా హాజరయ్యారు. రెండు వర్గాలు భారీగా బ్యానర్లు ఏర్పాటు చేసి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో డప్పుల మోతతో సభా వేదిక వద్దకు చేరుకున్నారు. ఒక దశలో "జై తెలంగాణ", "భారత్ మాతా కి జై", "జై శ్రీరామ్" నినాదాలతో ఈ ప్రాంతం మొత్తం ఉద్రిక్తంగా మారింది. రెండు పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట జరగడంతో పరిస్థితి మరింత తీవ్రతరమైంది. ఈ ఉద్రిక్త పరిస్థితిని అదుపు చేసేందుకు పెద్ద సంఖ్యలో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఈ క్రమంలో నాయకుల మధ్య కూడా మాటా మాటా పెరిగి, కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. మొత్తానికి, వాజ్‌పేయి నగర్ ఆర్.యు.బి పనుల ప్రారంభంతో ప్రజలకు ఊరట కలిగినప్పటికీ, శంకుస్థాపన కార్యక్రమం రాజకీయ హడావుడితో ఉద్రిక్త వాతావరణంలో ముగిసింది.





# భారతీ నగర్ లో ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**రామచంద్రపురం నీలగిరి వార్త**

భారతదేశంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఎల్ఐజీ భారతి నగర్ కాలనీలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి బిజెపి నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందా రెడ్డి, ఎల్లారెడ్డి, రాములు, లక్ష్మణ్ గౌడ్, విజయకుమార్ గౌడ్, రాజేందర్, రాజేశ్వరి, నరసింహ, సన్నీ, సాయి, వెంకట హర్ష, శ్రీనివాస్ గౌడ్, శివకృష్ణ ,శంకర్,సాయి చిన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోగిన నగారా.... తాండూరులో వేడెక్కిన రాజకీయం






- నేటి నుంచి నామినేషన్లు
- అన్ని రాజకీయ పార్టీలలో టెన్షన్ టెన్షన్

**తాండూరు, జనవరి27 నిలగిరి వార్త :**

మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో తాండూరులో రాజకీయం వేడెక్కింది. ఇప్పటికే మున్సిపల్ పట్టణ పరిధిలోని 36 వార్డులకు గాను రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆయా పార్టీలలో నాయకులు పోటీకి సిద్ధమయ్యారు. నేటి నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం కానుంది. దీంతో అధికార పార్టీ కాంగ్రెస్ తో పాటు ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలు పోటీకి సిద్ధమయ్యాయి. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీలో ఆయా వార్డుల గాను అభ్యర్థులను ప్రకటించారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో పోటీ తత్వం పెరగడంతో అభ్యర్థులను ప్రకటించలేక పోయారు. బుధవారం నుంచి నామినేషన్లు ప్రారంభం కావడంతో ఒకటి రెండు రోజుల్లో అన్ని పార్టీల్లో అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉంది. తాండూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులగాను 77,110 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 39,558 మంది మహిళలు,37,547 మంది పురుషులు, ఐదుగురు ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.

- నామినేషన్ల స్వీకరణ: 28.-01-2026
- నామినేషన్ల దాఖలుకు చివరి తేది:30-01-2026
- నామినేషన్ల పరిశీలన:31-01-2026
- నామినేషన్లపై అభ్యంతరాలు: 01-02-2026
- అభ్యంతరాలపై పరిష్కారం: 02-02-2026
- నామినేషన్ల ఉపసంహరణ గడువు: 03.02-2026
- బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా విడుదల:03-02-2026
- పోలింగ్:11-02-2026
- రీపోలింగ్-12-02-2026
- కౌంటింగ్:13-02-2026 (ఉదయం 8 గంటల నుండి ప్రారంభం).

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లకు రద్దు చేయాలని ఫిబ్రవరి 12 తేదిన జరిగే సమ్మె నోటీస్

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కార్మిక వ్యతిరేక లేబర్ కొడ్లు రద్దు చేయాలనీ పారిశ్రామిక వివాదల చట్టం, 1947 లోని సెక్షన్ 22లోని సబ్ -సెక్షన్ (1) నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెకు సంబందించిన నోటిస్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ షబ్బీర్ అలీ కి సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ 21 నవంబర్ 2025న జారీ చేసిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల అమలుకు సంబందించిన నోటిఫికేషన్ తక్షణమే రాదు చేయాలని, వాటి స్థానములో 44 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని వారు డిమైండు చేశారు. అదే విధంగా వేతనలా కోడ్ 2019, పారిశ్రామిక సంబందాల కోడ్ 2020, వృత్తిపారమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ 2020, సామజిక భద్రత కోడ్ 2020లలో కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక హక్కులను నిరుగారుస్తున్నారు. కనుక వాటి వెంటనే రాదు చేయాలని ఫిబ్రవరి 12వ తేదీన సమ్మె చేస్తున్నాము అన్ని, కనుక కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆశీ. యాదయ్య, బక్క మల్లేష్, పొన్నాకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఓసి జాక్ ఈ డబ్ల్యు సి శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియామకం

- నియోజకవర్గంలోని అగ్రకుల నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా కార్యాచరణ..- ఫిబ్రవరి 23 ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

ఓసి-జేఏసీ-ఈడబ్ల్యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియమితులయ్యారు. మదినగూడ లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓసి జేఏసీ జాతీయ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి లు వినోద్ రావుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్ల సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. అగ్రకులాల్లోని నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా ఓయూ జేఏసీ ఏర్పడిందని అన్నారు. ఇటీవల జరిగిన వరంగల్ సింహగర్జనను భారీ విజయవంతం చేసిన ఓసిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అగ్రకుల సంఘాల నాయకులందరూ ఏకమై ఓసీల్లోని నిరుపేదల హక్కులే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ క్రమంలోనే శేరిలింగంపల్లిలోని అన్ని వర్గాల వారితో మంచి సత్సంబంధాలు కలిగిన వినోద్ రావుని ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నిర్ణయించడం కావాలి జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ.. 1986 నుంచి తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశానని అన్నారు. హైదరాబాద్ కి వచ్చాక తన మిత్రుడు ప్రస్తుత కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ద్వారా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కు దగ్గర అయ్యానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశానని తెలిపారు. 2002లో శేరిలింగంపల్లి సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ వై ఎస్ ఆర్ పాదయాత్రలో కీలకపాత్ర పోషించిన నేపథ్యంలో నాటి మంత్రి సబితా ఇంద్రా రెడ్డి రంగారెడ్డి జిల్లా సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారని, ఆ తర్వాత గ్రేటర్ సేవాదళ్ చైర్మన్ గా సేవలందించాలని తెలిపారు. అదేవిధంగా మదినగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయం చైర్మన్ గా ఆలయ పునర్నిర్మాణం లో కీలక భూమిక పోషించానని అన్నారు. ఈ క్రమంలోనే నా పనితీరును గుర్తించి ఓసీ జేఏసీ ఈడబ్ల్యూఎస్ జాతీయ, రాష్ట్ర నాయకత్వం నన్ను రాష్ట్ర కమిటీ లో ఉపాధ్యక్షుడిగా తీసుకొని శేరిలింగంపల్లి అధ్యక్ష బాధ్యతలను అప్పగించారని అన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గంలో ఉన్న ఓసి కులాల్లోని నిరుపేదల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఓసీలలో 10% మాత్రమే ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది ఉన్నారని మిగిలిన 90 శాతం మంది రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. రిజర్వేషన్ల కారణంగా అగ్రకులాల్లోని నిరుపేద విద్యార్థులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య వైద్య ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబడిన ఓసి వర్గాల్లోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వారి హక్కుల కోసం పోరాడేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓ సి జె ఎస్ సి మహా ధర్నాను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి అగ్రకుల నిరుపేదలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసి జెఏసి రాష్ట్ర కార్యదర్శులు కొడాలి శ్రీధర్, శేరి అంతిరెడ్డి, విద్యాసాగర్ సభ్యులు దండమూరి ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల కోసం సర్వం సిద్ధం

- 28 వార్డులకు 53,403 మంది ఓటర్లు
- షాద్ నగర్ మున్సిపాలిటీలో 76 పోలింగ్ కేంద్రాలు
- మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన డిసిపి సిహెచ్ శిరీష

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 27/01/2026**



షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని అధికారులు ఏర్పాట్లను సమీక్షించారు. మంగళవారం సాయంత్రం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను షాద్ నగర్ జోన్ డిసిపి సిహెచ్ శిరీష, ఎసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయకుమార్ తదితరులు కార్యాలయం వద్ద భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న నామినేషన్ల పర్వం కోసం కార్యాలయంలో తగిన ఏర్పాట్లు సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తో డిసిపి శిరీష మాట్లాడారు. కార్యాలయానికి సంబంధించిన అన్ని వివరాలను సేకరించారు. ఇదిలా ఉండగా మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..నామినేషన్ల పర్వం కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీలో 28 వార్డుల్లో 53, 403 మంది ఓటర్లు ఉన్నారని, 76 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు..

# ఆత్మచింతన, శాంతి, సేవాభావం, నైతిక విలువలు పెంపొందించడంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ కృషి విశేషం

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరివార్త ప్రతినిధి
(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన "విశ్వ శాంతి భవనం" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , బ్రహ్మ కుమారీస్ రూరల్ వింగ్ వైస్ చైర్మన్ డాక్టర్ బి.కె.రాజు భైజి తో కలిసి నూతన భవనాన్ని, ధ్యాన కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ఆధ్యాత్మిక చైతన్యం, మానవ విలువలు, శాంతి సందేశాన్ని సమాజానికి విస్తృతంగా చేరవేసే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ భవనం, ప్రజలకు మార్గదర్శకంగా నిలవనుందన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ గత అనేక దశాబ్దాలుగా ఆత్మచింతన, శాంతి, సేవాభావం, నైతిక విలువలు పెంపొందించడంలో విశేష పాత్ర పోషిస్తూ, సమాజంలో శాంతి సౌహార్దాలను బలోపేతం చేస్తోంది. ఈ "విశ్వ శాంతి భవనం" ద్వారా యువతకు, మహిళలకు, సామాన్య ప్రజలకు ఆధ్యాత్మిక అవగాహన, ధ్యానం, నైతిక జీవన విధానం పట్ల ప్రేరణ లభించనుంది. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి తోడ్పడిన బ్రహ్మకుమారీస్ నిర్వాహకులకు, సేవాదారులకు, భక్తులకు నా హృదయపూర్వక అభినందనలు.



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బ్రహ్మ కుమారీస్ ఇంచార్జి బి.కె.సరోజినీ, బి.కె.జ్యోతి, బి.కె.మంజు, బి.కె.మాధవి, బి.కె.సత్యనారాయణ, బి.కె. సుధాకర్, బి.కె.నాందేవ్, నాయకులు వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఎనిమిది రోజులుగా చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

నీలగిరివార్త ప్రతినిధి
(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

గత ఎనిమిది రోజులుగా కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ లో నాలుగు లక్షలకి పైగా నివాసం ఉంటున్న ప్రజల మనోభావాల్ని అర్థం చేసుకోని కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డుని రద్దు చేయాలని కోరుతూ ప్రజాపాలనతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమాలని కంటోన్మెంట్ ప్రజలకు మరింత చేరువ కావాలంటే కంటోన్మెంట్ బోర్డు రద్దుకి తోడ్పడాలని, గత ప్రభుత్వం లాగా కేంద్ర ప్రభుత్వంతో అభివృద్ధి విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందించాలని దానిలో భాగంగా కంటోన్మెంట్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ బోర్డుని తక్షణమే రద్దు చేయాలని కోరుకున్నారు. గతంలో సిటీకి దూరంగా కంటోన్మెంట్ ఉండేదని కానీ ఇప్పుడు కంటోన్మెంట్ సిటీలో ఒక ముఖ్య భాగంగా ఉందని దీనిని అభివృద్ధి చేయాలంటే కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన బోర్డు రద్దుచేసి జిహెచ్ఎంసి లో విలీనానికి,



కంటోన్మెంట్ అభివృద్ధికి తమ వంతు బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, అంజి, సందీప్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో నాలుగు నియోజకవర్గాల్లో బి ఆర్ ఎస్ జెండా ఎగరవేస్తాం

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు
బిఆర్టియు జిల్లా అధ్యక్షులు
టైగర్ కృష్ణయ్య

ఫిబ్రవరి 11న. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలకు గాను, నలిగింట్లో భారీ మెజారిటీ తో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురావేస్తామని, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు, టైగర్ కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అవినీతి, అసమర్థ పాలన, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను, అమలు చేయకపోవడం, అవినీతి, అక్రమాలల్లో ముఖ్యమంత్రి తో సహా అనేక మంది మంత్రులు ఇరుక్కోవడం, రైతులను, ఉద్యోగులను, కార్మికులను, నిరుద్యోగులను, కాంగ్రెస్ పార్టీ గోరంగా మోసం చేసిందని, ఇవ్యాన్ని బి ఆర్ ఎస్ పార్టీ కి, కలిసివచ్చే అంశాలనీ కృష్ణయ్య పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రొండున్నర సంవత్సరాలు గడుస్తున్న, సీఎం ,రేవంత్ రెడ్డి , స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు ఇద్దరూ వికారాబాద్ జిల్లా నుండే ప్రాతినిధ్యం వహిస్తున్న , జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాప్పుటికీ , ఇప్పటి వరకు కొడంగల్ కు తప్ప వికారాబాద్ కు, పరిగి కి, తాండూరు కు ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదని కృష్ణయ్య విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో ఏ మొఖం పెట్టుకునీ ఓట్లూ అడుగుతారని? కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. జిల్లాలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జిల్లాలో పార్టీ సీనియర్ నాయకులను, ఉద్యమ నాయకులను, కొత్తవారిని, అందరినీ కలుపుకొని పోతే, అందరి సలహాలు, సూచనలు, తీసుకొని, గెలిచే అభ్యర్థులకు మాత్రమే టికెట్ లు ఇవ్వాలని కృష్ణయ్య సూచించారు. అట్లాయితే జిల్లాలో బి ఆర్ ఎస్ పార్టీ కి, తిరుగు లేదని కృష్ణయ్య పేర్కొన్నారు. అందుకోసం రాష్ట్ర నాయకత్వం, సమన్వయకర్తలు, చొరవ తీసుకోవాలని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు వికారాబాద్ జిల్లా అభివృద్ధి చెందాలంటే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని ఓటర్లు కు కృష్ణయ్య పిలుపు నిచ్చారు.
అభినందనలతో.....
టైగర్ .కృష్ణయ్య
(బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,



బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు
వికారాబాద్)

# తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు





- ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ నీలగిరి వార్త :

తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డీలర్ల సమస్యల పరిష్కార లక్ష్యంగా మంగళవారం ఎల్బీనగర్‌లోని కేకే గార్డెన్‌లో రాష్ట్రస్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, స్థానిక శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, డీలర్లు ఐక్యంగా ఉండి తమ సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. డీలర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, డీలర్లు ప్రతి గ్రామంలో ప్రజలకు ఇంటి బంధువుల్లా సేవలందిస్తున్నారని, గ్రామ స్థాయిలో నూటికి 80 శాతం ప్రజలతో వారికి నేరుగా సంబంధం ఉంటుందని తెలిపారు. తాను పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో డీలర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించానని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా డీలర్లకు సంబంధించిన సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించి, అవసరమైన సౌకర్యాలు అందేలా కృషి చేస్తానని చెప్పారు. డీలర్లు కోరుతున్న కమిషన్లు, గౌరవ వేతనాలు అందే విధంగా తన సాయశక్తులా ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వైకుంఠం గుప్తా, జనరల్ సెక్రటరీ ఆవుల సంజీవరెడ్డి, కోశాధికారి పారిపెల్లి నాగరాజు, నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మల్లికార్జున్ గౌడ్, జి ఎస్ నందన్నా ,అమురఇంద్రసేన రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పూస్తె శ్రీకాంత్, మురళి మోహన్, పండాల రాజశేఖర్ గౌడ్, శ్రీకాంత్ గుప్తా, సంపత్, రాంప్రకాష్ రెడ్డి, వివేక్, పవన్, రమేష్ ముదిరాజ్, వరుణ్ గుప్తా, అన్ని జిల్లాల అధ్యక్షులు, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కి పలు ఆహ్వానాలను అందజేసిన నియోజకవర్గం నాయకులు, ప్రజలు

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లోని నివాసంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం పార్టీ నాయకులు, ప్రజలు పలు ఆహ్వానాలను అందజేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించారు అనంతరం వారు శాలువాతో సన్మానించారు,అదేవిధంగా వివిధ సమస్యలపై సమస్యలను తెలపడానికి వివిధ కాలనీ వాసులు తమ సమస్యలను మాజీ శాసనసభ్యులు తూను శ్రీశైలం గౌడ్ గారి దృష్టికి తీసుకువచ్చారు, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామదేవతల ఆశీస్సులతో నేరేడ్మెట్ బొడ్రాయి వార్షికోత్సవాలు

- ఘనంగా అన్నదాన కార్యక్రమం

మల్కాజ్గిరి నీలగిరి వార్త

నేరేడ్మెట్ గ్రామ బొడ్రాయి 11వ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు గ్రామదేవతలకు అన్నిటికీ యాటపోతులను బలి ఇచ్చి గ్రామస్థులందిరికీ అన్నదానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామం సుఖ సంతోషాలతో ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు అందరూ ఏకతాటిపై నడిచి గ్రామదేవతల ఆశీస్సులు పొందాలని కోరుకున్నారు.



# బిఆర్ఎస్ లో కొనసాగుతున్న చేరికలపర్వం పార్టీ లో చేరిన నిమ్మశెట్టి రాజు

- మన బాధలు.. మన కష్టాలు తీరాలంటే..మళ్ళీ బిఆర్ఎస్ అధికారంలోకి రావాలి- కాంగ్రెస్ వచ్చి ప్రజలకు చేసింది ఏమీ లేదు..
- నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా చేరిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన 14వార్డు నుండి నిమ్మశెట్టి రాజు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కండువాను వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా కప్పుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసింది ఏం లేదని... 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని.. అభివృద్ధి కేవలం టిఆర్ఎస్ తోనే సాధ్యమని నమ్మి పార్టీలోకి చేరామన్నారు.. దాదాపు 200 మంది యువకులతో నిమ్మచెట్టి రాజు పార్టీలో చేరగా వారికి చెల్మెడ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యం అందించడం ఆరోగ్య సూత్రాలను తెలియజేస్తూ తగు జాగ్రత్తలను తెలియజేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. సంజీవని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కాట్రావత్ కృష్ణ ధనలక్ష్మి గార్ల ఆర్థిక సహాయంతో యశోద మలక్పేట ఆసుపత్రి వైద్య బృందం చే డాక్టర్ కాట్రావత్ కృష్ణ కీర్తిశేషులు తండ్రి మున్యా నాయక్ జ్ఞాపకార్థం డిండి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 415 మందికి ఉచితంగా వివిధ రకాల జబ్బులకు వైద్యం అందించి మందులు అందించారు. 25 మందికి కంటి శాస్త్ర చికిత్స చేయడానికి గుర్తించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ లకుమారపుమల్లయ్య, జోన్ చైర్మన్ వనం శీను ,సర్పంచ్ మీసాల రామచంద్రం, ఉప సర్పంచ్ బొడ్డు చిట్టెమ్మ ,క్యాంపు చైర్మన్ అడపాల మాధవరెడ్డి ,కో చైర్మన్ నారాయణ సింగ్, ఎం జె పు లయన్ గాజుల రాజేష్, డాక్టర్ పి జె సామ్సన్ , డి రఘురాం నాయక్ నీల బుచ్చయ్య కర్నాటి గోవర్ధన్, ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, కుంచకూరి లక్ష్మణ్, చిలుకూరి కాశీనాథ్, గూడెల్లి రమేష్ ,దినేష్, కడారి బలరాం యాదవ్ , వంశీధర్ రెడ్డి ,శ్యామ్ సుందర్ రెడ్డి , వెంకట్ రెడ్డి, రజినీకాంత్, శేఖర్,లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మౌళిక వసతులకు సహకరిస్తాం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రభుత్వ పాఠశాలలో చదుతున్న విద్యారుల మౌళిక వసతుల కొరకు మా వంతుగా సహకరిస్తామని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బచ్చు పురుషోత్తం, దేవరశెట్టి నాగరాజు లు తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మొరిశెట్టి అంతయ్య (ఎం.ఏ.ఏం) ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సన్నదమవుతున్న 50 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను శ్రీ వాసవి సేవాసమితి కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు మిర్యాల సుధాకర్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లో మొట్ట మొదటి గా ఈ నెల 25 న విశేష మైన రధ సప్తమి రోజున శ్రీ వాసవి సేవాసమితి నూతన ప్రమాణ స్వీకారం చేసుకొని ఈ సంస్థ ద్వారా ఎన్నో సామాజిక ,ఆధ్యాత్మిక సేవా కార్యక్రములు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సైతం ఆర్యవైశ్యులు ముందు ఉంటారని, ఈ సంస్థ ద్వారా మొట్టమొదటి సారిగా ఆర్యవైశ్యులు మొరిశెట్టి అంతయ్య స్థాపించిన ఈ ఏం. ఏ.ఏం .పాఠశాలలో మొదటి సేవా కార్యక్రమం నిర్వహించడం గర్వంగా ఉన్నదని తెలిపారు.శ్రీ వాసవి సేవాసమితి ద్వారా విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.శ్రీ వాసవి సేవాసమితి ద్వారా చేయు సేవా కార్యక్రమాలకు ఆర్థికంగా బలోపేతంగా ఉన్న వారు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ఉపాధ్యక్షులు కుంచపర్తి రాజశేఖర్ ప్రధానో పాధ్యాయులు యాకయ్య ఉపాధ్యాయులు సుమలత, ప్రభాకర్ రెడ్డి, మహేష్, రాధిక, వెంకటేశ్వర్లు, మురళి, ఉమారాణి, పద్మ సైదమ్మ ,పేర్మయ్య,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కోసం పనిచేయాలి

**- జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**దేవరకొండ నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీ నిర్దేశించిన అభ్యర్థులను గెలిపించడం కోసం గెలిపించడం కోసం సైనికుల్లా పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అతి త్వరలో జరగబోయే దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో 20కి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలి అనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తో కలిసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేహమని,ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్య కర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని పెంచి ప్రజల మద్దతు సంపాదించాలని సూచించారు.అనంతరం ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంజూరైన స్కూటీలు, వీల్ చైర్లు, స్మార్ట్ ఫోన్లు దివ్యాంగులకు, వికలాంగులకు, మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బీజేపీ జోరుగా చేరికలు

**- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి భారీగా చేరికలు**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ రోజురోజుకూ బలపడుతోందని మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నాడు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కీలక నేతలు సంకినేని వెంకటేశ్వర రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో సంకినేని మాట్లాడుతూ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యం. కేంద్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధికి భారీగా నిధులు ఇస్తోంది. రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ చైర్ పర్సన్ అభ్యర్థిని గెలిపిస్తే, కేంద్ర మంత్రుల ద్వారా ప్రత్యేక నిధులు తీసుకువచ్చి సూర్యాపేటను ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తామని అన్నారు. 41వ వార్డు: మామిడి నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు. ఒకటవ వార్డు బానోత్ నరసింహా నాయక్ మరియు అనుచరులు బిజెపి లో చేరారు. మామిడి మహేందర్ యాదవ్, ఎస్.కె హర్షద్, ఎస్.కె షకిల్, వరుణ్ రెడ్డి, సారగండ్ల జయంత్, ఎస్.కె సైదులు, ఇండ్ల వెంకన్న, కొండా బిక్షం, దండు సాయి తదితరులు కాషాయ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో సంకినేని వరుణ్ రావు, చల్లమల్ల నరసింహ, ఎండి అబిద్, సలిగంటి వీరేంద్ర, తాళ్లపల్లి మధు, బూర లక్ష్మణ్ గౌడ్, ధరావత్ బాలు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# మద్దిరాలలో కర్ల రాజేష్ సంతాప సభ

**- కర్ల రాజేష్ మృతికి కారణ మైన ప్రతి అధికారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**

**మద్దిరాల నీలగిరి వార్త జనవరి 28**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం మద్దిరాల లో కర్ల రాజేష్ సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది మండల కేంద్రం లో మంగళవారం కర్ల రాజేష్ సంతాప సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతికి కారణమైన ప్రతి అధికారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాజేష్ మృతికి ముమ్మాటికీ లేకపోతే అని ఆయన కుటుంబానికి న్యాయం జరిగే అంతవరకు ఈ పోరాటం రాదని ప్రతి మాదిగకు అండగా ఉంటానని రాజేష్ మృతికి కారణ మైన పోలీసులు సస్పెండ్ అయ్యే వరకు ఈ పోరాటం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు బి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ఎమ్మార్పీఎస్ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి పాల్వాయి బాలయ్య బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వంగూరు రమేష్ జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొడిశాల లింగయ్య గోల్కొండ మల్లేష్ వివిధ గ్రామాల సర్పంచ్ లు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్వాయి కరుణాకర్ రాంపాక నాగరాజు కోడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే బిఆర్ఎస్ ని గెలిపించాలి

**- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల**

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, జనవరి 27:**

అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం చండూరు మున్సిపాలిటీలో ఎన్నికల సమన్వయకర్త, సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్తో కలిసి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అనే వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. మున్సిపాలిటీలో కార్యకర్తలు, నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమై నేటికీ అసంపూర్తిగా వున్న దోభి ఘాట్, సమీకృత మార్కెట్, మున్సిపల్ భవనం, స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు బీరు, బిర్యాని రాజకీయాలు పరిచయం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు మద్యం అమ్మకాలపై నిబంధనలు పెట్టడం విడ్డురంగా ఉందన్నారు. మద్యం అమ్మకాల సమయంపై ప్రభుత్వంతో మాట్లాడకుండా తన గుండాలతో వైన్స్ లపై దాడులు చేయించడం ఎందుకని ప్రశ్నించారు. రాని మంత్రి పదవి గురించి పదే పదే మాట్లాడటం కంటే యూరియా, పెన్షన్లు, యువతులకు ఇస్తామన్నా స్కూటీలు, పద్మశాలీల రుణ మాఫీ, త్రిఫ్ట్ రంగులు, నూలుపై సబ్సిడీల ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. తమ పార్టీ కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను బెదిరించి కాంగ్రెస్లో చేర్చుకోవడానికి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. నా రాజీనామా తోనే నియోజకవర్గ అభివృద్ధి కి నిధులు వచ్చాయి అంటున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దమ్ముంటే మళ్ళీ రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. వీరి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## మానవతా దృక్పథాన్ని చాటుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**- కొండాపురంనికి చెందినదుబ్బక వెంకన్నకు ప్రతి నెల రూ.25,000 ఆర్థిక సహాయం**

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, జనవరి 27:**

మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన దుబ్బాక వెంకన్న గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో పాట ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ మేరకు స్థానిక సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో తన తల్లి పేరు నా ఏర్పాటు చేసినకోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రతినెల రూ. 25,000/- ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రకటించారు. బాధిత కుటుంబానికి భరోసాగా మారనుంది..ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి గ్రామ కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలందరి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## నేడు మునగాల మండల కేంద్రానికి మందకృష్ణ మాదిగ రాక

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: జనవరి 27**

మునగాల:కర్ల రాజేష్ సంతాప సభ స్థలం పరిశీలన 28-1-2026 సాయంత్రం, 5 గంటలకుకర్ల రాజేష్ సంతాప సభ మునగాలమండలకేంద్రంలో ఎస్సీ మాదిగ వాడాలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి,మండల కమిటీఆధ్వర్యంలో కర్ల రాజేష్ సంతాప సభ నిర్వహించడం జరుగుతుంది, అని వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఎంఎస్పి జాతీయనాయకులు బోర్ర బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయఅధికార ప్రతినిధి, ఏపూరి రాజు మాదిగ, ఎం ఎస్ పి సూర్యాపేటజిల్లా అధికారప్రతినిధిలు తెలుపుతూ ఈసభకు ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు గౌ"శ్రీ మంద కృష్ణ మాదిగ,పాల్గొంటారు. మునగాల, మండల దళిత ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఇటువంటి తెలియజేస్తూ కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ,ని మరియు ఇతర అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి,చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ...ఫిబ్రవరి 5న చలో సూర్యపేట మహా భారీ ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,స్థల పరిశీలన కార్యక్రమంలోవేల్పుల సూరన్న, మున్నూరు కాపు ఎంఎస్పీ జాతీయనాయకులు, బోర్ర బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయఅధికార ప్రతినిధి, ఏపూరి రాజుమాదిగ, ఎంఎస్పీ జిల్లాఅధికారప్రతినిధికొండ పల్లి ఆంజనేయులుమాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్రనా యకులు దుబ్బ రామకృష్ణమాదిగ, ఎమ్మార్పీఎస్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, కొత్తపల్లి అంజయ్యమాదిగ,ఎం ఎస్ పి జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శిలంజపల్లి శ్రీను మాదిగ ఎమ్మెస్ పి మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్య క్షుడు, కుదుముల శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ కోదాడ పట్టణ అధ్యక్షులు రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



# బీసీల బిడ్డల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 27**

కోదాడ నియోజకవర్గంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతుందా లేక ఉత్తమ్ దంపతుల రాజ్యాంగం అమల్లో ఉందా,చట్టాన్ని రాజ్యాంగాన్ని రక్షించాల్సిన పోలీసులు ఉత్తమ్ దంపతుల రాజ్యాంగానికి తలొగ్గి దళిత వర్గాలపై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టి లాకప్ డెత్ (చంపటం) న్యాయమా,ఉత్తం దంపతులకు వారి అనుకూల అధికారి ఉద్యోగాని కంటే ఒక దళితుని ప్రాణానికి విలువ లేదని నిరూపించారు, ఎ ఏమాత్రం రాజ్యాంగంపై నమ్మకం ఉన్న చట్టాన్ని గౌరవించినీ ఉత్తమ్ దంపతులు తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ఒక దళిత యువకుడు కార్ల రాజేష్ ని అక్రమంగా చిత్రహింసలు పెట్టి చంపిన ఎస్సై సురేష్ రెడ్డిని వారి ఉద్యోగాన్ని ఉన్న విలువ ఒక దళిత యువకుడి ప్రాణానికి లేదని మరొకసారి వారి దళిత వ్యతిరేకతను నిరూపించారు, డబ్బులు ఇస్తే కేసు వాపస్ తీసుకుంటారా అని ఉత్తంకుమార్ రెడ్డి గౌరవ మందకృష్ణ మాదిగ గారితో అనటం ఈ దొర అహంకారం మరియు దళిత వ్యతిరేకత సూచిస్తుంది, కర్ల రాజేష్ మరణం వెనుక ఉన్న వారిని అందరిని చట్టపరంగా శిక్షించాలని దాని వెనుక సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నిరసన కార్యక్రమం చేపట్టితే దానికి సమాధానం చెప్పలేని ఉత్తం దంపతులు కొంతమంది దళిత వ్యతిరేకులతోని దిష్టిబొమ్మలు తగలె య్య పెట్టటం వారి దళిత వ్యతిరేక విధా నానికి నిదర్శనం.అక్రమంగా దళితులపై కేసు పెట్టి వేధించే పోలీస్ అధికారులకు ఒక హెచ్చరిక చట్టపకారం న్యాయబద్ధంగా పనిచేయకుంటే మీపై న్యాయపోరాటం చేయటానికి ఎంతవరకైనా వెళ్తామని హెచ్చరించారు, మండలంలో టిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించిన ఊరుకునేదే లేదని హెచ్చరించారు, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై అవాకులు చావాకులు పేలే దళిత వ్యతిరేకులారా జాగ్రత్త,మీ ఉత్తమ దంపతులపై అసభ్య పదజాలం బూతులు



సంస్కారం హీనంగా మాట్లాడటం మాకు కూడా వచ్చు, కానీ ఈ విధానపరమైన అంశాలపైనే విమర్శలు చేస్తాం మీలా వ్యక్తిగత అంశాల జోలికి వెళ్ళటం లేదు, మా బొల్లం మల్లయ్య యాదవ్, పై వ్యక్తిగతంగా ఎవరు విమర్శలు చేసిన రేపటి నుంచి మీ ఉత్తమ దంపతుల భాగవతాలు బయట పెట్టటానికి మేము కూడా సర్వం సిద్ధంగానే ఉన్నాము ఎంతవరకైనా సిద్ధం, ఓ ఉత్తంకుమార్ రెడ్డి ఓ పద్మావతి రెడ్డి మీ చెంచా గాళ్ళకే కాదు మాటలు బూతులు మాకు కూడా వస్తాయి మీ శంషా గాళ్లతో మా మల్లన్న పై దాడిని అవాకలు చవాకులు ఆపీయకపోతే నియోజకవర్గం బిఆర్ఎస్ సైన్యం రేపటినుండి నోటికి తాళాలు తీస్తే ఈ నియోజకవర్గంలో మీరు అడుగు కూడా పెట్టలేని పరిస్థితి వస్తది.దళితుడైన కర్ల రాజేష్ మరణానికి మీ ఉత్తమ్ కుమార్ దంపతులే కారణం, నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం, మా ఎస్సీ ఎస్టీ బీసీ బిడ్డల జోలికి వచ్చి అవాకులు చవాకులు చేస్తే ఊరుకోము జాగ్రత్త అని చెబుతున్నాము ఈకార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు, అజయ్ కుమార్ , నరేష్ అఖిల్, గోపి, సైదులు, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆర్మీ జవాన్ జక్కుల శ్రీనివాస్ రాజ్యలక్ష్మి యాదవ్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన జక్కుల శ్రీనివాస్ రాజ్యలక్ష్మి యాదవ్ దేవరకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో తన భార్య మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి సన్నద్ధమైంది . మంగళవారం తాను వార్డులో ప్రజలతో మమేకమై ఇంటింటికి తిరుగుతూ పర్యటిస్తూ ఉండగా వార్డుకు చెందిన మీసాల వెంకటయ్య భార్య షుగర్ లెవెల్ అకస్మాత్తుగా పడిపోవడంతో కింద పడిపోయిన విషయం ఆయన ప్రత్యక్షంగా చూశారు. వెంటనే అది గమనించిన ఆర్మీ జవాన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ 100 కు ఫోన్ చేసి ఎమర్జెన్సీ అంబులెన్స్ ఏర్పాటు చేసి ఆమన ఆసుపత్రికి స్వయంగా ఆయనే వెంట ఉండి ప్రభుత్వ ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు. ప్రస్తుతం ఆమె హాస్పిటల్లో జాయిన్ చేయడం జరిగింది. వైద్యులు ఆమెకు ఎమర్జెన్సీ చికిత్స వైద్యులు అందించారు. ఆర్మీ జవాన్ జక్కుల శ్రీనివాస్ రాజ్యలక్ష్మిలను వార్డు ప్రజలు ప్రశంసలతో అభినందనలు తెలియజేశారు.



# అరణ్య సంరక్షణతోనే గ్రామీణ ఆర్థికాభివృద్ధి

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- తెలంగాణ వన్ జీవన్‌ధారా ఖమ్మం" పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన ఎంపీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 27:**

తెలంగాణ రైజింగ్ విజన్ 2047కు అనుగుణంగా, అరణ్యాలపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించడం, అక్రమ ఆక్రమణలను నియంత్రించడం, అలాగే మానవవన్య ప్రాణి సంఘర్షణలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా ఖమ్మం జిల్లా అటవీ శాఖ ముందడుగు వేసిందని,అరణ్య సంరక్షణను గ్రామీణ ఆర్థికాభివృద్ధితో అనుసంధానిస్తూ, అరణ్యాలపై ఆధారపడే సముదాయాలకు స్థిరమైన గ్రీన్ జీవనోపాధులు కల్పించే దిశగా జిల్లా అరణ్య అధికారి, ఖమ్మం ప్రతిపాదించిన వినూత్న కార్యక్రమమే "తెలంగాణ వన్ జీవన్‌ధారా ఖమ్మం" అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "తెలంగాణ వన్ జీవన్‌ధారా ఖమ్మం పైలట్ ప్రాజెక్టును పార్లమెంట్ సభ్యులు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ అడవులను రక్షించుకుం టూనే సముదాయ ఆధారిత గ్రీన్ జీవనోపాధులను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని అన్నారు. "తెలంగాణ రైసింగ్ విజన్ 2047" లక్ష్యాలకు అనుగుణంగా వన సంరక్షణ సమితులను (యూా) స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్దే ఈ వినూత్న ప్రయత్నాన్ని ఎంపీ ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అరణ్యాలను నాశనం



చేయకుండా, అరణ్యాల నుంచే ఆదాయం అనే సిద్ధాంతమే ఈ కార్యక్రమానికి పునాది అని జిల్లా అటవీ అధికారి తెలిపారు. వన సంరక్షణ సమితులను స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్ది, పర్యావరణ భద్రతతో పాటు గ్రామీణ సమగ్రాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అన్నారు కేంద్ర పథకాలు జిఐఎం, కాంపా, నేషనల్ బాంబు మిషన్, పీఎంఇజిపి/ఎంఎస్ఎంఇ, పీఎం కెఇవై, పీఎం సూర్య ఘర్ తదితర పథకాలు సద్వినియోగం చేసుకొనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ, సెర్ప్, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఇ ల సహకారం తీసుకోనున్నట్లు అటవీ అధికారి అన్నారు.భాగస్వామ్యాలు: జెఐసిఏ, సిఎస్ఆర్ సంస్థలు, ఎన్జీవోస్ ల భాగస్వామ్యం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో డిఆర్డీవో సన్యాసయ్య, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎఫ్డీవో మంజుల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలి

కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలి......

కోదాడలో ప్రశాంతంగా ఆల్ ఇండియా బ్యాంక్ బంద్....

బ్యాంకు ఉద్యోగుల డిమాండ్...

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 27**

మునగాల:ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ కోదాడలో అన్ని బ్యాంకుల యూనియన్లు పట్టణంలో బంద్ ను నిర్వహించారు. మంగళవారం ఆల్ ఇండియా అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున తరలి వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాల డిమాండ్ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉందని, కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని వారు కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ నిరసన కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, శంకర్, వెంకటరత్నం, ఉమా మహేష్, చిట్టిబాబు, రాము, నందన్ రెడ్డి, సౌజన్య, రమ్య, సాయి వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్నారు.




# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మునిసిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను వెల్లడించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి- 27:**

జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్రంలో 7 మునిసిపల్ కార్పొరేషన్లు,116 మునిసిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ మంగళవారం నోటిఫికేషన్ జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 5 మునిసిపాలిటీలు (ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి) లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు జరగనున్న 5 మునిసిపాలిటీల్లో ఎలక్టోరోల్ సంబంధ 417 అభ్యంతరాలు రాగా, అన్నిటినీ పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మునిసిపాలిటీల్లో 117 వార్డులు ఉన్నట్లు, 242 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటిలో 28830, మధిరలో 25679, వైరా లో 24689, ఏదులాపురంలో 45256, కల్లూరు మునిసిపాలిటీలో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వో లు, 55 మంది ఏఆర్వో లు, 291 మంది పిఓ లు, 948 మంది ఓపిఓ లు, 26 మంది జోనల్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 ఎస్ఎస్టి టీములు సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ఖర్చు నిఘాకు 5 గురు వ్యయ పరిశీలకులను , 2 సభ్యుల అకౌంటింగ్ టీములతో నియమించామన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి, అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఏదులాపురం మునిసిపాలిటీలో 13, కల్లూరు లో 7, మధిర లో 8, సత్తుపల్లి లో 8, వైరా మునిసిపాలిటీలో 7 మొత్తం 43 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల్లో, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఏదులాపురానికి 166, కల్లూరు కు 96, సత్తుపల్లి కి 113, మధిర కు 106, వైరా కి 99 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. 5 మునిసిపాలిటీల్లోని 242 పోలింగ్ కేంద్రాల్లో 25 సెన్సిటివ్, 33 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, భద్రతా చర్యలు పటిష్టం చెందినట్లు కలెక్టర్ అన్నారు. పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు, 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా



నియమావళి వెంటనే అమలులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛ గా, న్యాయబద్ధంగా, ప్రశాంతంగా నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ అన్నారు.

# మునగాల మండల సర్పంచ్ ల ఫోరం కార్యవర్గం - ఏకగ్రీవంగా ఎన్నిక

- మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గణపవరం సర్పంచ్ అమరబోయిన మట్టయ్యయాదవ్
- మండలప్రధానకార్యదర్శిగా డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 27**

మునగాల:మండలకేంద్రములో. ఏర్పాటు చేసిన సమావేశంలో. మండలంలో ఉన్న. మెజారిటీ సర్పంచ్ లు. పాల్గొని. కార్యవర్గాన్ని,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గా. గణపవరం సర్పంచ్ అమరబోయిన మట్టయ్య. కాంగ్రెస్.ప్రధానకార్యదర్శి. నర్సింహాపురం గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. స్వంతత్ర. గౌరవఅధ్యక్షులు. విజయరాఘవాపురం సర్పంచ్ సుంకర పిచ్చయ్య . .. ఉపాధ్యక్షులు గా.బరాఖత్ గూడెం సర్పంచ్ చల్లా గురవయ్య. టిడిపి. కోశాధికారి గా.కృష్ణానగర్ సర్పంచ్ బేతం లలితా రామిరెడ్డి లను.ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని.అధ్యక్షులు గా ఎన్నికైన.మట్టయ్య తెలిపారు. ఈకార్యక్రమం మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది, ఈకార్యక్రమంలో,తాడువాయి సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ..కోదాడ వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య,కాసర్ల వెంకట్. తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగులకు ఉపకారణాల పంపిణీ

- వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉపకరణాలను పంపిణీ చేసిన అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దివ్యాంగులకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా మంగళవారం ఉదయం పంపిణీ చేశారు.

మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దివ్యాంగులు విభిన్న రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. దివ్యాంగులకు రెట్రో ఫిట్టెడ్ మోటారైజెడ్ వెహికల్స్, బ్యాటరీ వీల్ చైర్స్, హైబ్రిడ్ వీల్ చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్, లాప్ టాప్స్, 5+ స్మార్ట్ ఫోన్స్, మొబైల్ టాబ్స్ వంటి ఉపకారణాలు, పరికరాలను అర్హత కలిగిన దివ్యాంగులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వర్ధన్నపేట నియోజక వర్గం పరిధిలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా అర్హత కలిగి ఎంపిక కాబడిన దివ్యాంగులకు సహాయ ఉపకారణాల ప్రొసీడింగ్ కాపీ ని సోమవారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. రాజమణి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ అనిరుద్, వర్ధన్నపేట సీడీపీఓ దెబోరా, సూపర్వైసర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయండి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ముఖ్యమంత్రి కప్-2006 మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ, యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి క్రీడల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పల్లె నుంచి ప్రపంచ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోటీల వలన గ్రామీణ ప్రాంతాలలో దాగి ఉన్న క్రీడ ప్రతిభావంతులుగులోకి వస్తుందని అన్నారు. ఈ నెల 30న బాలుర, 21 న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపాడు. ఈ పోటీలలో విజేతలను జిల్లా స్థాయికి ఎంపిక చేయకున్నట్లు తెలిపారు.ఈ పోటీలను విజయవంత విజేతలను జిల్లా స్థాయి కి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, పీఈటీలు అన్నపూర్ణ, రామకృష్ణ, సోడెపొంగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..



# జిల్లాలో సరిపడ మందులు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ హాస్పిటల్ లో కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామారావు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా లోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డియం అండ్ హెచ్ వో) డాక్టర్ డి.రామారావు పేర్కొన్నారు. మండలం లోని చెరువ మాధారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యం కోసం వచ్చిన పేషంట్స్ ను సేవలు గురించి అడిగి తెలుసువన్నారు. పలు రికార్డులను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న పనులను పరిశీలించారు. నెలకొండపల్లి నుంచి పీహెచ్సీ చెరువుమాధారం కు తరలించిన తరువాత సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మరమ్మతుల గురించి చెప్పించారు. పనులను త్వరగా పూర్తి మైన తాత్కాలిక సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన తాత్కాలిక మరమ్మతుల గురించి చర్చించారు. పనులను త్వరగా పూర్తి చేయం చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.... జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్ లో కార్పోరేట్ స్థాయి లో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. 5 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన.. మందులు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. రోగులకు మందుల కొరత లేదన్నారు. చెరువు మాధారం పీహెచ్సీ ని కొత్తగా ఏర్పాటు చేసిన తరువాత ప్రతి రోజు 60 మందికి పైగా పేషెంట్స్ వస్తున్నారని పేర్కొన్నారు. అన్ని రకాల వైద్య సేవలు సంపూర్ణంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దగ్గు జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా ఉందన్నారు. చలి తీవ్రత తగ్గిన తరువాత తగ్గే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్. ఆర్.శ్రావణ్ కుమార్, వైద్యాధికారులు డాక్టర్. సన, డాక్టర్ నాగమణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్‌కు సన్మానం

- 40వ డివిజన్ కాంగ్రెస్ నాయకుల అభినందనలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ 40వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్‌ను సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆరెల్లి రవి నివాసంలో ఘనంగా సన్మానించారు. ప్రజల పక్షపాతిగా గుర్తింపు పొందిన ఆయూబ్‌కు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠం దక్కడం ఆనందకరమని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయూబ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయూబ్ ముందుండి పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాట ప్రభాకర్, మైనారిటీ నాయకులు మహమ్మద్ కమలుద్దీన్, సాజిద్ అలీ, వాజిద్ పాష, యాకుబ్ పాషా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గోవిందరాజుల స్వామి గుట్ట దేవాలయ నూతన అర్చక కమిటీ ఎన్నిక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ గోవిందరాజ దేవాలయ గోశాల యందు గోవిందరాజస్వామి దేవాలయ పాలక మండలి అధ్యక్షులు మరిపల్లి సంజీవరావు అధ్యక్షతన శ్రీ గోవిందరాజస్వామి అనువంశిక అర్చకుల సమావేశము జరిగినది. ఈ సమావేశంలో అర్చకులు దేవాలయంలోని నిత్య కైంకర్యాలు, పూజా విధానాలు, అర్చక స్వాముల విధుల పై చర్చించి, సమిష్టిగా నిర్ణయాలు తీసుకొని నూతన అనువంశిక అర్చకుల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగినది. ఈ యొక్క నూతన కమిటీలో స్థానాచార్యులుగా వరయోగుల వేణుమాధవ స్వామి,ప్రధాన అర్చకుగా వరయోగుల శ్రీకాంత్ స్వామి ఉప ప్రధాన అర్చకులుగా జగన్నాథం, కిరణ్ స్వామి,కురుమాచలం కృష్ణ, గోవిందస్వామి, ముఖ్య అర్చకులు గా జగన్నాథం వేణు స్వామి,వరయోగుల అరుణ్ స్వామిసహాయ అర్చకులుగా వరయోగుల కృష్ణమూర్తి స్వామికురు మాచలం హేమంత్ స్వామిజగన్నాథం క్రాంతి స్వామిజగన్నాథం రాము స్వామికురు మాచలం పవన్ స్వామి కురుమాచలం శ్రవణ్ స్వామి వారు నియమింపకోవడం జరిగినదని తెలిపారు. ఈ సమావేశంలో తరము పాలకమండలి అధ్యక్షులు మరి పెల్లి సంజీవరావు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ ,రాష్ట్రీయ హిందూ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు మండల భూపాల్ ని, ప్రముఖ న్యాయవాది చకిరం ఉపేందర్ ని, పెద్దలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాషాపాక సదానందం, స్థానిక పెద్దలు చింతకుల సునీల్ , పార్శ్వ శ్రీనివాస్ , గజ్జల లింగమూర్తి , యాకయ్య శ్రీ గోవిందాద్రి సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు రంజిత్ కుమార్ కార్యవర్గ సభ్యులు, సేవికాదళ్ మహిళా మణులతో కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్చకులు తీసుకున్న సమిష్టి నిర్ణయాన్ని అందరికీ తెలియజేయడం జరిగినది. అర్చకులు తీసుకున్న నిర్ణయాలకు సమావేశంలో పాల్గొన్న ప్రముఖులందరూ ఆమోదం తెలియజేయడం జరిగినది. ఇకపై శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయంలో జరిగే కార్యక్రమాలన్నియును ఈ నూతన అర్చక కమిటీ సారథ్యంలో అంగరంగ వైభవంగా జరుగుతాయి అని దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి మీడియాకు తెలియజేయడం జరిగినది.



# పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 15, 16వ డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అంతకుముందు శ్రీ కట్టమల్లన్న మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. 16వ డివిజన్ సీకే నగర్ లో వాసవి మాతా కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. జాన్ పాకలో సి సి రోడ్లు సి సి డ్రైయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.15వ డివిజన్ గొర్రెకుంట లో సీసీ రోడ్లు మరియు సిసి డ్రైయిన్ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. పోతరాజు పల్లి గ్రామంలో వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన మొగిలిచర్ల గ్రామంలో సిసి రోడ్డు అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



# పోచారంలో పూలే విగ్రహ స్థాపన ఏర్పాట్లు

- పూలే విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మేడ్చల్ జిల్లా పోచారం సెంటర్ లో పూలే విగ్రహ స్థాపన కోసం బహుజన నేతలు కదిలారు. డా.చింతం ప్రవీణ్ కుమార్ 50 పూలే విగ్రహాల స్థాపన సంకల్ప దీక్షలో భాగంగా ఆయన నా పోచారం బహుజన నేతలకు పూలే విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా.చింతం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇక అన్ని పోరాటాలు అయిపోయాయి మిగిలింది బీసీ రాజ్యాధికార పోరాటమేనన్నారు. మన మహనీయుల గురించి మనం తెలుసుకోకపోతే భవిష్యత్ తరాలు మరింత అంధకారంలోకి వెళ్తాయన్నారు. ఈ దేశ అత్యధికుల మహాత్ముడు మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహ ప్రతిష్ఠ వలన ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు తెలిసే అవకాశం ఉందన్నారు. స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం విద్యా అనే నాలుగు అంశాలపైన తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు పూలే అని పలువురు వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శేఖర్ ముదిరాజ్ , అన్నోజీ గూడ గౌడ సంఘం అధ్యక్షులు భాస్కర్ గౌడ్ ,ప్రముఖ విద్యావేత్త చింతం.గిరి వర్ధన్ యువనాయకులు శేఖర్ ఏబీవీపీ పూర్వ విద్యార్థి నాయకులు శ్రీకాంత్ గౌడ్ , బస్తీ ప్రముఖ విక్రమ్ గౌడ్ పోచారం డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్ ఉపాధ్యక్షులు పరికుప్పల గిరి ప్రధాన కార్యదర్శులు కోన మల్లేష్,రేతి వెంకటేష్ కార్యదర్శి రవిశంకర్ వంశీ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.త్వరలో పూలే విగ్రహ ఏర్పాటుకు సంబంధించి కమిటీ ప్రకటన పునాది ఏర్పాటు ఉంటుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.



# ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన

- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రాచీన సాంప్రదాయాలు ఆచారాలు సంస్కృతిని కాపాడటానికి ముగ్గుల పోటీలు ఎంతో ఉపయోగపడతాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుప ల్ల రవి అన్నారు ఉర్సు ప్రతాప్ నగర్ లో క్రీడోత్సవాలు మరుపల్ల లక్ష్మి ఐక్కయ్య దంపతుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి కార్పొరేటర్ మరుపల్ల రవి బహుమతులు అందజేశారు పోటీలలో పాల్గొన్న వారిలో పట్టుదలతో పాటు పోటీ తత్వం ఏర్పడినప్పుడు తప్పకుండా విజేతలుగా రాణిస్తారని ఆయన అన్నారు ప్రతి ఇంటి ముందు ప్రతి దినం ముగ్గులతో అలంకరించినట్లయితే తమ ఇంటితో పాటు పరిసర ప్రాంతాలు అన్నియుఅందంగా కనిపిస్తాయని అన్నారు దీనివల్ల పరిశుభ్రతను నివారించగలిగిన వారవుతామని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి ఆమంచ కల్పన ద్వితీయ బహుమతి పోతరాజు సునంద తృతీయ బహుమతి ఆడెపు సంజన మరియు ఏడుగురు కన్సోలేషన్ బహుమతులు పొందినారు న్యాయ నిర్ణేతలుగా కళ్యాణపు వెంకటేశ్వర్లు గుడిమల్ల వెంకటేశ్వర్లు వ్యవహరించినారు ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, కుటుంబ సభ్యులు మరుపల్ల కాశేశ్వర్, కుమారస్వామి, ఈశ్వర్, ప్రసాద్, కొంగండి కోమల, మండల విజయ, మరుపల కళావతి దేవి, ఎలేంద్ర లక్ష్మీ ప్రసన్న, దీపిక, నాయకులు సిరిమల్లె రమేష్, కుడికాల సాంబశివరావు, ఆమంచ రవి లు ఉన్నారు.



# పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సురేష్ ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఈనెల 23 24 25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క రాష్ట్ర మహాసభలలో కామారెడ్డి జిల్లాకు చెందిన పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జె సురేష్ ని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు బి రాకేష్ తెలిపారు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల హక్కుల రక్షణ కోసం కామారెడ్డి జిల్లా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించడం కోసం జిల్లాలోని విద్యా రంగ అభివృద్ధి బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి పోరాడుతున్న సురేష్ కి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడాన్ని కామారెడ్డి జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తుందని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు రాకేష్ తెలిపారు.

# వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలి

- యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 27:**

బ్యాంకింగ్ వ్యవస్థలో 5 రోజుల పనిదినాలు అమలు చేయాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ 9 ఉద్యోగ సంఘాలతో కలిసి మంగళవారం ఖమ్మం నగరంలోని ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట నిరసన తెలిపారు. ముందుగా ఉద్యోగులు అందరూ నిరసన కార్యక్రమంలో భాగంగా ర్యాలి నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకి బ్రాంచిల నుండి వంద లాదిమంది ఉద్యోగులు పాల్గొన్నారు. సమ్మెను ఉద్దేశించి యు ఎఫ్ బి యు నాయకులు మాట్లాడుతూ దాదాపు 10 సంవత్సరాల నుండి పెండింగ్ లో వున్న 5 రోజుల పనిదినాలు అదే డిమాండును పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. ఈ మధ్య కాలంలో 2024 లో అమలు అయిన 12వ వేతన సవరణ ఒప్పందంలో కూడా 5 రోజుల పని దినాలను చేర్చడం జరిగిందన్నారు. ఈ అంశంపై ఐ బి ఎ తో పలు మార్లు సమావేశం జరిపి, అమలు విషయాలను డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్) కు పంపించడం జరిగిందన్నారు. ఈ నెల 22, 23 న ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిగి విఫలమవడంతో అందుకే ఉద్యోగ సంఘాలతో కలిసి సమ్మెకు పిలుపు ఇచ్చామని తెలిపారు. సమ్మెను ఉద్దేశిస్తూ యూ ఎఫ్ బి యూ నాయకులు షేక్. ఇబ్రాహీం, రాంబాబు. రాజేష్, శివ కుమార్, శ్రీకాంత్ కృష్ణారెడ్డి, మంగయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమ్మెకు ట్రేడ్ యూనియన్ నాయకులు, సీఐటీయూ కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ సింగ్ నర్సింహారావు, సీతా మహాలక్ష్మి, సంఘీభావం తెలిపారు.



# తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు

- సభలో మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్ రావు
- కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పి కొట్టాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ రంగం, రైతాంగ వ్యతిరేక విధానాలను రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఐక్యంగా తిప్పి కొట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మోటాపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్, చైతన్య సేద్యం పత్రిక డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, అవసరమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించడలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబట్టేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగం నుండి రైతును పూర్తిగా దూరం చేసేందుకు అవసరమైన రైతాంగ వ్యతిరేక చట్టాలను చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసపూరిత మాటలతో కాలం గడుపుతుందన్నారు. ప్రభుత్వ అసమర్ధ విధానాల వల్ల ఇటీవల కట్ట యూరియా కోసం రైతాంగం రోజుల తరబడి క్యూలో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వారిచ్చిన కట్ట యూరియా ఏ మూలకు సరిపోక పోగా గత్యంతరం లేక రైతాంగం బ్లాకు మార్కెట్లో ఐదు నుండి 600 రూపాయల వరకు కొనుగోలు చేసి తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు చెల్లించాలని,



ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాకు 500 రూపాయలు బోనస్ ను సకాలంలో చెల్లించాలని, అవసరమైన ఎరువులను సరిపడా అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగంతో పాటు కార్మికులు, కూలీలు, ప్రజలందరినీ ఐక్యం చేసి ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పాలేరు డివిజన్ కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు, అధ్యక్షులు బిక్కసాని గంగాధర్, నేలకొండపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నర్సింహారావు, కూసు మంచి, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి ప్రతాపనేని వెంకటేశ్వర్లు, బింగి రమేష్, మోటాపురం, అనాసాగరం, రాజేశ్వరపురం, వెంకటాయపాలెం గ్రామ సర్పంచులు ఏలూరి రామారావు, బొడ్డు రాంబాబు, దండ రంగయ్య, రైతులు ఎడ్ల తిరుపతిరావు, నున్న మధుసూదన్ రావు, ఏలూరి రంగారావు, బెల్లం పుల్లయ్య, భాగం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

- ప్రముఖ సినీ నేపద్య గాయకుడు మైనంపాటి శ్రీరామచంద్ర, మొగలిరేకులు సీరియల్ ఫేమ్ ఆర్కే నాయుడు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు మైనంపాటి శ్రీరామచంద్ర మొగలిరేకులు సీరియల్ ఫేమ్ ఆర్కే నాయుడు అలియాస్ సాగర్ తదితరులు ఉన్నారు. పూజానంతరం ప్రముఖులకు అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి మహదాశివచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, జారతి వెంకటేశ్వర్లు, మయూరి రామేశ్వరరావు, అనంతుల శ్రీనివాస్, కటకం రాములు మూగ శ్రీనివాసరావు సిబ్బంది హరినాథ్ కృష్ణ శ్యామ్ సుందర్ తదితరన్నారు.





# ఖమ్మంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

- నవ భారత యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నేతాజీ జయంతి
- విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చిన వింగ్ కెప్టెన్ ఆశా జ్యోతిర్మయి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 27:**

భారత స్వాతంత్ర్య సంగ్రామ సింహం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు, వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలో మంగళవారం నవ భారత యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో అద్భుతమైన కార్యక్రమం జరిగింది. గాంధీ చౌక్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వేదికగా జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కెప్టెన్ ఆశా జ్యోతిర్మయి విద్యార్థినులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. దేశ రక్షణలో మహిళల పాత్ర, వైమానిక దళంలో విద్యార్థినులకు ఉన్న సువర్ణావకాశాలను ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. ప్రతి విద్యార్థిని తమ తల్లిని ఆదర్శంగా తీసుకుని, ఉన్నత లక్ష్యాలతో జీవితంలో ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన రిటైర్డ్ నేవీ లెఫ్టినెంట్ కమాండర్ అభిజిత్ మాట్లాడుతూ.. త్రివిధ దళాల్లో చేరేందుకు విద్యార్థినులకు ఉన్న విస్తృత అవకాశాలను వివరించారు. దేశ సేవలో భాగస్వాములు కావడం ద్వారా కలిగే గౌరవం, గుర్తింపు గురించి తెలియజేసి విద్యార్థులను ఉత్తేజపరిచారు.

మరోవైపు, ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు ఒత్తిడిని ఎలా జయించాలనే అంశంపై ఖమ్మం ప్రముఖ వైద్యులు డాక్టర్ కుసుమరాజు రవికుమార్, కూరపాటి ప్రదీప్ అమూల్యమైన సలహాలు, సూచనలు



అందించారు. మానసిక దృఢత్వంతో పరీక్షలను ఎదుర్కోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది హార్కర శ్రీరాం రావు, సిఆర్ఐ పంప్స్ డీలర్ అధినేత బోనాల రామకృష్ణ, సహస్ర హాస్పిటల్ అధినేత మారుతి బాబు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

నేతాజీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ రవిబాబు, నవ భారత యువ చైతన్య సమితి అధ్యక్షులు రాఘవరావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, సమితి ప్రధాన కార్యదర్శులు గణేష్, దేవేందర్, కోశాధికారి నవీన్, సెక్రటరీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బస్టాండ్ లో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులలో చిన్నపిల్లలకు

- సురక్ష చిల్డ్రన్ ట్రాకింగ్ ట్యాగులు వేసిన.
- స్థానిక ఇంతేజారుగంజ్ సబ్ ఇన్స్పెక్టర్ సుకూర్, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులలో గల చిన్నపిల్లల భద్రత కోసం ఇంతజార్గంజ్ పోలీసులు చర్యలు వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన బస్టాండ్ వద్ద సురక్ష చిల్డ్రన్ ట్రాకింగ్ మానిటరింగ్ సీస్టమ్ (జుమీా) ద్వారా చిన్నపిల్లలకు ట్రాకింగ్ ట్యాగ్‌లు ఏర్పాటు చేశారు.





# మహాశివరాత్రి, రంజాన్ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ఉదయం మహాశివరాత్రి, రంజాన్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వేద పండితులు, ముస్లిం పెద్దలు, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అధికారులు హాజరై మహాశివరాత్రి, రంజాన్ పర్వదినాల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరిలో నెలలో ప్రారంభమయ్యే రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారని, అందుకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా దేవాలయాలు, మసీదుల వద్ద కలరింగ్, లైటింగ్, క్లీనింగ్, తాగునీటి సౌకర్యాలు, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అలాగే మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ దీపాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాధాన్యత ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్



పాయ్ మాట్లాడుతూ బల్దియా తరపున చేయవలసిన ఏర్పాట్లను చేపడతామని మున్సిపల్ వాటర్ సప్లై ను సమయానుకూలంగా విడుదల చేయుటకు ప్రయత్నం చేస్తామని, అవే కాకుండా మున్సిపల్ పరిధిలో చేయవలసిన అన్ని ఏర్పాట్లను చేయుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి ధారా కవిత మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బందోబస్తు ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ అధికారి రమేష్, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, సంబంధిత జిల్లా అధికారులు, వేద పండితులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కమఠంను పరామర్శించిన డబ్ల్యూ జేఐ ప్రతినిధులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 27:**

సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కమఠం శ్రీనివాస రావును వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జిల్లా ప్రతినిధి బృందం పరామర్శించింది. ఇటీవల శ్రీనివాసరావు మాతృమూర్తి కమఠం సత్యవతి మృతి చెందారు విషయం తెలుసుకున్న డబ్ల్యూజేఐ ప్రతినిధులు మంగళవారం ఇంటికి వెళ్ళి శ్రీనివాస రావుతో పాటు ఆయన సోదరుడు కమటం రఘు లను పరామర్శించారు. మృతురాలు సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె మరణానికి దారి తీసిన కారణాలను, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస రావుని పరామర్శించిన వారిలో డబ్ల్యూజేఐ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర, కట్టెకోల చిన నరసయ్య, జాబిశెట్టి కుటుంబరావు, బొడ్డుపల్లి రవీందర్, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి తదితరులు వున్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం

- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- మధిరలో రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 27:**

దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన



దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇరిగేషన్ ఎస్ఇ వాసంతి, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్, మధిర తహసీల్దార్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ తొండ గ్రామంలో బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

బాన్సువాడ నియోజకవర్గ కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామం లో బీజేపీ బూత్ ప్రధాన కార్యదర్శి కుమార్తె అనారోగ్యం తో బాధపడుతున్న విషయం స్థానిక బీజేపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ గారు తక్షణమే 7,000. రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు వారి కుటుంబానికి అండగా నేను ఉంటానని భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కోటగిరి మండల బీజేవైఎం మండల అధ్యక్షులు గుంజరి జగదీష్, రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ , వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు: జిల్లాలో ఒకే రోజు 38 మందికి కోర్టు శిక్షలు

- 10 మందికి ఒక రోజు జైలు శిక్షలు, ₹38,000 జరిమానా విధింపు
-మీ భద్రతే మా లక్ష్యం.. మద్యం మత్తులో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు కోర్ట శిక్షలు విధించినంది . జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 38 మందిని సోమవారం కోర్టు ముందు హాజరుపరచగా, వారికి జైలు శిక్షలు మరియు జరిమానాలు విధించడం జరిగింది.

మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 38 మందికి శిక్షలు విధించింది:

కామారెడ్డి పోలీస్ స్టేషన్ 23 కేసులు నమోదు, ₹23,000 జరిమానా మరియు 6 మందికి ఒక రోజు జైలు.

దేవుపల్లి పోలీస్ స్టేషన్ 6 కేసులు నమోదు, ₹6,000 జరిమానా

మాచారెడ్డి 1 కేసు నమోదు, ₹1,000 జరిమానా

-భిక్నూర్ 1 కేసు నమోదు, ₹1,000 జరిమానా

-దోమకొండ 4 కేసులు నమోదు, ₹4,000 జరిమానా, 3 మందికి ఒక రోజు జైలు

-బిబిపేట్ 1 కేసు నమోదు, ₹1,000 జరిమానా

-తాడ్వాయి 2 కేసులు నమోదు ₹2,000 జరిమానా,। 1 వ్యక్తికి ఒక రోజు జైలు

మొత్తంగా ఈ రోజు 38 కేసుల్లో ₹38,000 జరిమానాలు మరియు 10 మందికి కోర్టు ఒక రోజు జైలు శిక్ష విధించింది.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ,**

మద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం చట్టవిరుద్ధమే కాకుండా, తోటి ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెట్టడమేనని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. క్షణికానందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి, నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేయవద్దని, మీ ఒక చిన్న పొరపాటు వల్ల ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, బాధ్యతాయుతమైన ప్రయాణమే మీ కుటుంబ భవిష్యత్తుకు అసలైన భరోసా అని వాహనదారులకు హితవు పలికారు .





# వేములవాడలో నామినేషన్ కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమవుతున్న నేపథ్యంలో వేములవాడ పట్టణంలో కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. వీరప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో పత్రికా ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఉన్నందున దాని చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ (పాత 144 సెక్షన్) అమలులో ఉంటుందని, ప్రజలు గుమిగూడకూడదని స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు ప్రతిపాదకులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. కేంద్రం పరిసరాల్లో నినాదాలు చేయడం, లౌడ్ స్పీకర్లు వాడటం, బ్యానర్లు కట్టడం వంటివి నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు.

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి ర్యాలీలు లేదా బహిరంగ సభలు నిర్వహించాలన్నా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని సీఐ పేర్కొన్నారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్ లేదా ఓటర్ ఐడీ వంటి గుర్తింపు పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. నామినేషన్ల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టామని, చెక్కపల్లి చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు 'వన్ వే' (ఏకముఖ మార్గం) ఉంటుందని తెలిపారు. వాహనదారులు, దుకాణదారులు పోలీసులకు సహకరించాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మద్యం పంపిణీ, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అమలులోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మంగళ వారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీడీఎంఏ సెక్రటరీ శ్రీదేవి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా సమీకృత కార్యా లయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పిఓ లు ఎపిఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతా వరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్, ఎన్నికల అధికారులు శ్రీనివాసా చారి, ప్రవీణ్, అన్సర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# చందుర్తి మండల సర్పంచ్ లకు సన్మానం చేసిన మండల పరిషత్ అధికారులు

- వేసవి లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తాగు చర్యల కై కార్యాచరణ ప్రణాళికలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చందుర్తి మండలం సర్పంచ్ లకు ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి రానున్న వేసవి లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తాగు చేర్యాల కై కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని నూతన సర్పంచ్ లకు మండల అధికారులు తెలిపారు చందుర్తి మండల 19 మంది సర్పంచ్ లకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు పరిచయం చేసుకోని శుభాకాంక్షలు తెలిపారు ఇచట ఎంపిడిఓ రాధ డిప్యూటీ ఎంబి ఇంట్రా ఉమారాణి రవి శంకర్ ఏఈ ఇంట్రా ఎంపిఓ ప్రతాప్ ఏఈ గ్రీడ్ మయూరి మండల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# పొతంగల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి రాజశ్రీ

**కోటగిరి, జనవరి 27, నీలగిరి వార్త ప్రతినిధి.**

పోతంగల్ మండలంలోని అంబులెన్స్ ను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి హాస్పిటల్ లో జరుగుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో ఉన్న 108 అంబులెన్స్ ను రికార్డులను పరిశీలించారు. అంబులెన్స్ సిబ్బంది చేస్తున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు అంబులెన్స్ సేవలను నిరంతరం ఉపయోగించే విధంగా చేయాలని పోతంగల్ అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. ప్రసవ కేసులు ఎక్కువగా జరిగేటట్టు అంబులెన్స్ సిబ్బంది చూడాలని ఆమె ఆదేశించారు. పోతంగల్ ఆసుపత్రిని తనిఖీ చేసినా ఆమె వైద్యాధికారి కరుణ్ వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఓపి సేవలు ఎక్కువగా జరిగేటట్టు చూడాలని ఆమె ఆదేశించారు. పొతంగల్ ఆసుపత్రి చుట్టుపక్కల ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో రక్త పరీక్షలు నిల్వ ఉన్న మందులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఆసుపత్రి సిబ్బంది 108 సిబ్బంది పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసులో మూడు సంవత్సరాల శిక్ష

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడికి మంచిర్యాల జిల్లా కోర్టు మంగళవారం మూడు సంవత్సరాల శిక్షతో పాటు 2,000 రూపాయల జరిమానా విధించింది. బాధితుడు కోహినూరు దక్షిణామూర్తి, నిందితుడు కుమారస్వామి నడుమ జరిగిన డబ్బుల లావాదేవీల గొడవలో దసుకుంట్ల కుమారస్వామి కత్తితో దక్షిణామూర్తి పై 2018లో దాడి చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. మంగళవారం కేసు తుది తీర్పులో సీనియర్ సివిల్ జడ్జి మంచిర్యాల ఏ.నిర్మల నిందితుడు కుమారస్వామికి మూడు సంవత్సరాల శిక్ష విధించారు. నేరం రుజువు చేయడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్ కీలక పాత్ర పోషించారు. మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ బెల్లంపల్లి, ఏసీపీ ఏ. రవికుమార్ పర్యవేక్షణలో మందమర్రి సీఐ పి.రమేష్, ఎస్సై జి. నరేష్, కోర్ట్ కానిస్టేబుల్ ఇదునూరి సురేందర్, లైజన్ అధికారులు సిహెచ్. వెంకటేశ్వర్లు తదితరులను రామగుండం సి.పి అంబర్ కిషోర్ ఝా అభినందించారు.



# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న నల్లూరి మహేష్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నల్లూరి మహేష్. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా నేరస్తులను చాకచక్యంగా పట్టుకోవడంతో అధికారుల గుర్తింపుతో తను అవార్డ్ అందుకోవడం జరిగిందని అన్నారు. తనకు స్ఫూర్తినిచ్చిన పోలీస్ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రశంసా పత్రం తన సహా ఉద్యోగులకు అంకితం అని మహేష్ అన్నారు.



# ఘనంగా జాతీయ ఎలక్ట్రిషన్ డే వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ఎలక్ట్రికల్ ప్లంబింగ్ యూనియన్ సభ్యుల సమస్యలను పరిష్కరిస్తాం మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని తెలిపారు.కొవ్వూరు ప్రైవేట్ ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ వర్కర్స్ హెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎలక్ట్రికల్ డే ఘనంగా నిర్వహించారు. యూనియన్ ప్రెసిడెంట్ రొంగల హరీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని హాజరయ్యారు.ముందుగా ఎలక్ట్రికల్ పితామహుడు థామస్ అల్వా ఎడిసన్ ను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గౌరవ అధ్యక్షులు ఎస్పి వెంకన్న ఆధ్వర్యంలో జండా వందన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ నిత్యజీవితంలో విద్యుత్ సౌకర్యాన్ని సురక్షితంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని సభ్యులందరికీ ప్రభుత్వం ఎలక్ట్రికల్ ప్లంబింగ్ సంబంధించి యాప్ రూపొందించిందని దీనిని సభ్యులు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఎలక్ట్రికల్ ప్లంబింగ్ యూనియన్ సభ్యులు సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ప్రెసిడెంట్ రొంగల హరీష్ కుమార్ మాట్లాడుతూ థామస్ అల్వా ఎడిసన్ 1880 జనవరి 27 తారీఖున బల్బు కనిపెట్టడం జరిగిందని, దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 27 న



ఎలక్ట్రీషియన్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం కొవ్వూరు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు భీష్మ కుమార్ పి నాగేశ్వరరావు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ పివీ బ్రహ్మం, సెక్రటరీ మరపట్ల శ్రీనివాస్ , జాయింట్ సెక్రెటరీ చింతపల్లి దానియాలు ట్రెజరీ చిన్నప్పు శ్రీనివాస్ కమిటీ మెంబర్స్ కే రాజేష్ జి రాజేష్ పి వెంకటరత్నం ఎలక్ట్రిషన్ ప్లంబింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం పరిశీలన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలోని పి ఎం శ్రీ ఉన్నత పాఠశాల, మోడల్ ప్రాథమిక పాఠశాలలలోని మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జిల్లా విద్యాశాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి వెంకటరాజు మంగళవారం మధ్యాహ్నం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం పోషక ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంగిడి క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ ఎం ఎస్ ఎల్ ఎన్ వి.రామారావు, డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ క్లర్క్ శ్రీనివాస్ ,సీఆర్పీ వెంకటరత్నం, మోడల్ స్కూల్ హెచ్ఎం ఎస్ వినోద్ కుమార్, వి పార్వతీ పరమేశ్వర శాస్త్రి, జె ధనరాజు పి.వీ రవికుమార్ పాల్గొన్నారు.



# ఐదు రోజుల పనిదినాల కోసం బ్యాంకు ఉద్యోగుల వినతిపూర్వక ధర్నా

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

ఐదు రోజుల పనిదినాలు కల్పించాలని కోరుతూ బ్యాంకు యూనియన్లు దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన సమ్మెలో భాగంగా, మంగళవారం నాడు మార్కాపురంలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకింగ్ యూనియన్స్ (ఖఫీదీఖ) ఆధ్వర్యంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మార్కాపురం ప్రధాన కార్యాలయం సమీపంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని వినతిపూర్వకంగా కోరారు. ఇతర కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్థిక సంస్థలు, ఇన్స్యూరెన్స్ సంస్థలు ఇప్పటికే ఐదు రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, బ్యాంకు ఉద్యోగులకూ అదే విధానం వర్తింపజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకులు రఫీ, నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు షేక్ ఖాసీం, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.విజయ్ తదితర కార్మిక సంఘాల నాయకులు హాజరై తమ మద్దతు తెలిపారు. బ్యాంకు యూనియన్ నాయకులు కొత్తేర్వ కాశిరెడ్డి మాట్లాడుతూ, తక్కువ సిబ్బందితో పెరిగిన పని భారం కారణంగా ఉద్యోగులు ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సానుకూలంగా పరిగణించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ నాయకులు బుక్కే రాజానాయక్, ముత్యాల రమణారెడ్డి, సయ్యద్ అబ్దుల్లా, కృష్ణ, ఆదినారాయణ, టంగుటూరి హరిబాబు, నల్లబోతుల శ్రీను, చుండి అశోక్, ఎస్సీఎస్టీ నాయకులు గండి దయాకర్‌తో పాటు మహిళా ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. అనంతరం స్టేట్ బ్యాంక్ నుంచి గడియార స్తంభం వరకు ర్యాలీ నిర్వహించి తమ అభ్యర్థనలను శాంతియుతంగా వ్యక్తం చేశారు.








# శ్రీ మఠంలో అంగరంగ వైభవంగా శ్రీ మధ్వ రథోత్సవ వేడుకలు

**మంత్రాలయం, జనవరి 27 నీలగిరి వార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ మధ్వ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో శ్రీ ప్రాణదేవుడికి విశేష ఫల, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ మఠం ప్రాకారంలో శ్రీ మధ్వ రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదనంతరం, ఊంజల మంటపంలో శ్రీ మఠం పండితులు శ్రీ మధ్వాచార్యుల జీవిత విశేషాలను మరియు వారి ప్రగాఢ బోధనలను తెలియజేస్తూ ప్రవచనాలను అందించారు.అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు భక్తులను ఆశీర్వదించారు.



# శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానం తిరునాళ్ల ఏర్పాట్లపై సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

మార్చి నెల 18వ తేదీన నిర్వహించనున్న శ్రీ కాటమరాజు తిరునాళ్ల సందర్భంగా అవసరమైన ఏర్పాట్లపై మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్, ముఖ్య బాధ్యులు పి.ఎల్.పి. యాదవ్ ఈ వినతిపత్రాన్ని అందజేశారు.ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ ఏడాది కూడా సుమారు ఒకటిన్నర లక్షలకు పైగా భక్తులు తిరునాళ్లకు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో, భక్తుల సౌకర్యార్థం కమిటీకి తోడ్పాటుగా వివిధ ప్రభుత్వ శాఖల సహకారం అందించాలని సబ్ కలెక్టర్‌ను వారు అభ్యర్థించారు.గతంలోపనిచేసిన ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లు తిరునాళ్ల నిర్వహణలో పూర్తి సహకారం అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈసారి కూడా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ, మార్కాపురం డివిజన్ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా వివిధ హోదాల్లో పని చేసిన అనుభవంతో కాటమరాజు తిరునాళ్ల ప్రాధాన్యత తనకు తెలుసన్నారు. త్వరలో ఆర్టీసీ, గ్రామీణ నీటి పారుదల, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీసు మరియు రెవెన్యూ శాఖల అధికారులతో సమన్వయం చేసి, అవసరమైన ఏర్పాట్లతో పాటు బందోబస్తును కూడా సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న 'శ్రీ కాటమరాజు గంగాభవాని' దేవస్థానానికి వెలుగొండ ప్రాజెక్టు కారణంగా భవిష్యత్తులో ప్రస్తుత మార్గం అందుబాటులో లేకపోవచ్చని పేర్కొన్న సబ్ కలెక్టర్, భక్తుల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న నేపథ్యంలో, మరిన్ని మౌలిక వసతులు కల్పించడం అవసరమని తెలిపారు.సబ్ కలెక్టర్ సూచనల మేరకు పోలీసు శాఖతో పాటు ఇతర అన్ని శాఖల అధికారులతో సంప్రదింపులు జరిపి, లక్షలాదిగా వచ్చే భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ తెలియజే



శారు. అలాగే భక్తుల విరాళాలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో చారిత్రక ప్రసిద్ధిగాంచిన "శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని" దేవస్థానాన్ని మరింత వైభవంగా అభివృద్ధి చేయాలనే ఆకాంక్షను సబ్ కలెక్టర్‌కు కమిటీ వివరించింది.ఇప్పటివరకు అధికారుల సహకారం, గ్రామాల భక్తుల మద్దతు, పూజారుల ఐక్యతతో ప్రతి సంవత్సరం తిరునాళ్లను ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటీ ముఖ్య బాధ్యులు పి.ఎల్.పి. యాదవ్ తెలిపారు. భవిష్యత్తులో ఆలయ సందర్శనకు అనుకూలంగా ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన విధంగా నూతన రహదారి ఏర్పాటు చేసుకునేందుకు అధికారుల సహకారం ఆశిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, బోరి గొర్ల యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 10 తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించిన జోడాల

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు – గోపాలపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సాయంత్రం క్లాసులకు హాజరవుతున్న 125 మంది పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడం జరిగినదని ఏ.ఎస్. ఓ జోడాల వెంకట్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత ఉత్తీర్ణత పొంది స్కూల్ కి మంచి పేరు తీసుకు రావాలి అని కోరారు. హెడ్ మాస్టర్ పద్మజ మాట్లాడుతూ వెంకట్ మా స్కూల్ కి పుస్తకాలు, కాంపిటీటివ్ బుక్స్, మెటీరియల్ ఇలా అన్ని రకాలుగా సహాయ సహకారములు అందిస్తున్నారు.వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాం అని మంచి ఉత్తీర్ణత సాధిస్తే అదే మనం వారికి ఇచ్చిన బహుమతి అని అన్నారు. సీఆర్పీ నాగరాజు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకు,ప్రజలకు,నిరుద్యోగులకు సేవచేస్తున్న మహోన్నత వ్యక్తి జోడాల వెంకట్ అని వారి సేవలు ఉద్యోగి గానే కాకుండా మానవతా వాది గా చేయడం ఎంతో శ్లాఘనీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ వెంకట పద్మజ, చాపల రామారావు , బందెల బెనర్జీ,భీమేశ్వర రావు, రాజారామ్ సింగ్,సుహాసిని,దుర్గారావు, డ్రిల్ మాస్టర్ సురేష్ పాల్గొన్నారు..



# ఆగని ఇసుక దందా

- మనల్ని ఎవరు ఆపేదంటూ పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమంగా ఇసుక రవాణా...
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుక బకాసురులు...

**మంత్రాలయం, జనవరి 27 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలో పవిత్ర తుంగభద్ర నదిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా పగలు,రాత్రి అని తేడా లేకుండా అక్రమంగా ఇసుకను తోడేస్తున్న ఇసుక తోడేళ్లు, ఎన్నిసార్లు పోలీస్, రెవిన్యూ శాఖలు ఇసుక ట్రాక్టర్ల పై దాడులు నిర్వహించి,కౌన్సిలింగ్ ఇచ్చి, ఫైన్లను విధించిన, ధైర్యంగా పోలీస్ స్టేషన్ ముందు, తహసిల్దార్ కార్యాలయం ముందు యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తూన్నారు.అలాగే ఎన్ని సార్లు పత్రికలలో, మీడియాలో వార్త ప్రచురితమైన ఫలితం మాత్రం శూన్యంగా మిగిలింది.ఇదే అదునుగా చూసుకుని ఇసుక బకాసురులు మాత్రం మనల్ని ఎవరు ఆపేదంటూ యధావిధిగా అక్రమ ఇసుక రవాణా చేస్తూ,ఒక ఇసుక ట్రిప్పు సుమారు మూడు వేల నుండి నాలుగు వేల దాకా అమ్మి వేలకు వేలు సొమ్ము చేసుకుంటూ,ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. రాబోవు రోజుల్లో వేసవి



కాలం సమీపిస్తుంది.ఈ విధంగా తుంగభద్ర నదిలో ఇసుకను తోడేస్తే భూగర్భ జలాలు అడుగంటుకుపోతే, ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తులు తుంగభద్ర నది నీ అతి పవిత్రంగా భావిస్తారు,అలాగే భక్తులు పుణ్య స్నానాలు ఆచారిస్తుంటారు.నదిలో నీరు లేకపోతే వచ్చే భక్తులు చాలా ఇబ్బందులు పడతారు.అలాగే మంత్రాలయం మండలం లోని పలు గ్రామాలకు తుంగభద్ర నది నుండి త్రాగు,సాగు నీటినీ సరఫరా చేస్తుంటారు.కనుక ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మైనింగ్ శాఖ వారు మంత్రాలయం తుంగభద్ర నదిని సందర్శించి ఈ ఇసుక బకాసురల నుండి భూగర్భ జలాలు అడుగంటుకు పోకోకుండా కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా ఎలక్ట్రిషన్ డే వేడుకలు

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ అద్వర్యం లో మంగళవారం ఎలక్ట్రిషన్ డే నిర్వహించారు. యూనియన్ 7వ వార్షికోత్సవం నిర్వహించారు. తాళ్లపూడి మండలం ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో థామస్ అల్వా ఎడిసన్ 1880 జనవరి 27 తారీఖున బల్బు కనిపెట్టడం జరిగిందని, దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 27 న ఎలక్ట్రీషియన్ డే నిర్వహిస్తున్నామని సంఘ కార్యవర్గ సభ్యులు శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎలుబోలు వీర రాఘవేంద్రరావు, కార్యదర్శి గుమ్మడి చంద్రశేఖర్ అధ్యక్షతన జండా వందనం చేసి, ఆళ్వా ఎడిషన్ చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించారు. సభ్యులందరూ ఐక్యతగా ఉండాలని, అసోసియేషన్ ఇచ్చే రాయితీలు జిల్లా రాయితీలు పొందాలని కోరారు అసోసియేషన్ సభ్యులు కోశాధికారి ఎలబోలు శ్రీనివాస్, భాస్కరరావు, భీమరాజు రమణ యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.



## 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి రుణపడి ఉంటా...

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో మున్సిపల్ 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి నిట్టు వినోద భాయ్ వెంకట్రావు ఇంటింటా ప్రచారం లో దూసుకుపోతున్నారు. ప్రతి ఇంటిలో ఆప్యాయంగా పలకరించి రాబోయే రోజులలో మీ యొక్క సమస్యలను మరియు వార్డు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని 35 వ వార్డు అభ్యర్థి వినులపై తెలిపారు. మరియు వెంకట్రావు మాట్లాడుతూ మాపై నమ్మకం తో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నయీమ్ భాయ్ గారి సహకారంతో 35వ వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు. దాదాపు 25 సంవత్సరాల నుండి రాజకీయంలో ఉన్నటువంటి మా కుటుంబం ప్రజల యొక్క కష్టసుఖాలు మాకు తెలుసు కావున 35వ వార్డును కామారెడ్డిలో ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని ఎవరికి ఏ సమస్య వచ్చినా మేము వెంటనే స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గల్లీ వాసులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 12 తేదీన జరుగు కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా మున్సిపల్ కమిషనర్ కి దేశవ్యాప్త సమ్మె. ఫిబ్రవరి 12 తేదీన జరుగు సమ్మెను కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కమిషనర్ రాజేందర్ రెడ్డి కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని . కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు చట్టాలను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్స్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మున్సిపల్ కార్మికులకు పని భద్రత లాంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశభక్త సమ్మెను విజయవంతం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో. ఏఐటీయూసీ. అనుబంధ సంఘం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్షులు. ఎం లక్ష్మణ్. కామారెడ్డి పట్టణ కార్యదర్శి. ఎన్ నర్సింగరావు. నాయకులు . వి. రాజిరెడ్డి జి రాజు ఆర్ లక్ష్మణ్ ఎల్ల రాజు శ్రీధర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భీమేశ్వరాలయంలో స్వామి ఆలయం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పొన్నం ప్రభాకర్ దర్శనం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమేశ్వరాలయంలో స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందిరాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్వేములవాడ పట్టణంలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులను మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి పనులను పరిశీలించారు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు







# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు - కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జనవరి27 నీలగిరి వార్త**

తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్ధికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్దులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్దులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## రాయసముద్రం చెరువును పరిశీలించిన రంగనాథ్

ఎఫ్‌టిఎల్ పరిధిలో పేదల ఇళ్ల జోలికి వెళ్లమని హామీ

వరదముంపు నుంచి చెరువులను కాపాడడమే లక్ష్యమని వెల్లడి

**సంగారెడ్డి,జనవరి27 నీలగిరి వార్త**

జిల్లాలోని ఆర్సీపురంలోని రాయసముద్రం చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న పరిణామాలను పరిశీలించారు. రాయసముద్రం చెరువు పరిశీలనలో భాగంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, సోషల్ మీడియాలో హైడ్రా గురించి జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఇప్పటికే నిర్మించబడి, ప్రజలు నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. హైడ్రా రంగంలోకి దిగగానే ఇళ్లను నేలమట్టం చేస్తుందనే భయాన్ని ప్రజల మనసుల్లో నుంచి తొలగించే ప్రయత్నం చేశారు. నిబంధనల ప్రకారం చెరువుల రక్షణ ముఖ్యం అయినప్పటికీ, సామాన్యులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం తమకు లేదని ఆయన స్పష్టం చేశారు.చెరువుల విషయంలో హైడ్రా ప్రధాన లక్ష్యం వరద ముప్పును నివారించడం. ఇందులో భాగంగా చెరువు అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న నిర్మాణాల పట్ల కఠినంగా ఉండక తప్పదని ఆయన వివరించారు. ఒకవేళ అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉండి, నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలిగిస్తుంటే.. అలాంటి ఇళ్లను తొలగించడం తప్పనిసరి అవుతుందని చెప్పారు. అయితే, ఇలాంటి సందర్భాల్లో ఇళ్లను కోల్పోయే వారికి ప్రభుత్వం తరపున తగిన నష్టపరిహారం చెల్లిస్తామని ఆయన ప్రకటించారు. ఒకటి రెండు ఇళ్ల కోసం మొండిగా వ్యవహరిస్తే, భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు లక్షలాది మంది ప్రజలు నీట మునిగి ఇబ్బంది పడాల్సి వస్తుందని, అలాంటి విపత్తును ఆపడమే హైడ్రా ప్రాధాన్యత అని వివరించారు. హైడ్రా తీసుకునే ప్రతి చర్య వెనుక ప్రజా ప్రయోజనం దాగి ఉంటుందని రంగనాథ్ తన పర్యటనలో నొక్కి చెప్పారు. లక్షలాది మంది ఇబ్బంది పడకుండా ఉండాలంటే కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, కానీ అవి ఎప్పుడూ చట్టబద్ధంగా , మానవతా దృక్పథంతోనే ఉంటాయని భరోసా ఇచ్చారు. చెరువుల పునరుద్ధరణ , నాలాల ఆక్రమణల తొలగింపు ద్వారా నగరాన్ని వరద ముప్పు నుంచి కాపాడటమే తమ అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## వేములవాడ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమావేశం

- ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి,

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ కన్వీనర్ ఇనుగాల పెద్దిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, నియోజకవర్గ ఇన్చార్జి వికాస్ రావు, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, నాయకులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, కుమ్మరి శంకర్, బండ మల్లేశం, రేగుల మల్లికార్జున్, చంటి మహేష్ , సిరికొండ శ్రీనివాస్, లింగంపల్లి శంకర్, బీజేపీ పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు..

**కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్.**

కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి గూటికి చేరిన శ్రీలత సుదర్శన్ 13 వ వార్డు కొనయపల్లి పరిధిలో దాదాపు 300 మందితో బిజెపి పార్టీలో చేరిన శ్రీలత సుదర్శన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు గోపి





## నేటి నుంచి మేడారం సమ్మక్క జాతర

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కెసిఆర్, కెటిఆర్

**హైదరాబాద్,జనవరి27 నీలగిరి వార్త**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ త్యాగానికి, ధిక్కారానికి ఆదివాసీ దేవతలు సమ్మక్క సారలమ్మలు ప్రతీకలని కేసీఆర్ అన్నారు. కొంగు బంగారమై, కోరిన కోరికలు తీర్చే తమ ఇలవేల్పులకు మొక్కులు తీర్చుకునేందుకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులతో మేడారం జాతర కుంభమేళాను తలపిస్తూ ఆధ్యాత్మిక కేంద్రమై కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సమాజాల సబ్బండ కులాల సంస్కృతి సాంప్రదాయాలకు పదేళ్ల బీఆర్ఎస్ పాలన పెద్దపీట వేసిందని కేసీఆర్ పేర్కొన్నారు. గోదావరిలోయ పరివాహక ప్రగతితో సమాంతరంగా సాగిన ఆధ్యాత్మిక అభివృద్ధిని ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో ప్రగతి తిరిగి పుంజుకొని, తెలంగాణ ప్రజలు సుభిక్షంగా జీవించేలా దీవించాలని సమ్మక్క సారలమ్మ దేవతలను కేసీఆర్ ప్రార్థించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భక్తులందరికీ మేడారం జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. 'వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను కొలుస్తూ భక్తులు ప్రతీ రెండేళ్లకొకసారి ఎంతో వైభవోపేతంగా జరుపుకునే అతిపెద్ద ఉత్సవం మన మేడారం జాతర' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే జాతర ఈ జాతర అని కొనియాడారు. సమ్మక్క సారలమ్మల పోరాట స్ఫూర్తికి, త్యాగనిరతికి ప్రతీక ఈ సమ్మక్క సారలమ్మ మహా జాతర అని తెలియజేశారు. తెలంగాణతోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే 'తెలంగాణ కుంభమేళా' మేడారం జాతర అని కేటీఆర్ అభివర్ణించారు. సమ్మక్క, సారలమ్మ తల్లుల దీవెనలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడి



**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ శివారులో పేకాట స్థావరంపై మంగళవారం పోలీసులు దాడి చేశారు. 4 గురు పేకాట రాయుళ్లు ను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రు. 4850/- నగదు స్వాధీనం చేసుకున్నారు వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు .

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎల్లారెడ్డి మైనార్టీ పాఠశాల ప్రిన్సిపల్ రఫత్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ రఫత్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నరు. జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉన్నతాధికారులు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మహమ్మద్ రఫత్ మాట్లాడుతూ అవార్డు తనకు ఎంతో ఆనందాన్ని, తినలేని ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి మరింత అంకిత భావంతో పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల ఆర్ఎల్సి బషీర్, డిఎండబ్ల్యూవో జయరాజ్, విజిలెన్స్ అధికారులు అహ్మద్ జియా, హమీద్, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్ ను పాఠశాలకు చెందిన బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

